తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

www.janamsakshi.org

ఆదివారం 01 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

గ్రామాల్లో ముదురుతున్న ఫ్లెక్సీల రాజకీయం!

- మండలంలో ఇటీవల వరుస ఘటనలు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఫ్లెక్సీలు
- పోలీసుల అనుమతి తప్పనిసరి కావాలంటున్న మండల ప్రజలు

బోనకల్, అక్టోబర్ 31 (జనంసాక్షి): ఇటీవల కాలంలో బోనకల్ మండలం లోని కొన్నిగ్రామాల్లో ఫ్లెక్సీ వివాదాలు తీవ్ర శాంతిభద్రతల సమస్యలుగా, వర్గ పోరాటాలుగా మారి పోలీస్ స్టేషన్లో కేసుల వరకు వెళ్తున్నారు. గ్రామాల్లో రాజకీయ నాయకుల పుట్టినరోజులు, పండుగలు, లేదా గ్రామ ఉత్సవాల సందర్భాల్లో ఒకరి కంటే మరొకరు పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనే పోటీ ఈ గొడవలకు ప్రధాన కారణం అవుతోంది. గ్రామంలో ఏ వర్గం లేదా ఏ పార్టీ బలంగా ఉందో

వార్తా లోపలి పేజీలో

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యుల నియామకానికి చర్యలు

- వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు..
- రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపించొద్దు..
- ఐటీడీఏ పీవో బి రాహుల్..

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి) ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు, అవసరమైన సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ వైద్య అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు అక్కడే పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని, ప్రైవేటు ఆసుపత్రులకు

వార్తా లోపలి పేజీలో

సర్వోత్తమ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించుకుందాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 31 (జనంసాక్షి) సుదీర్ఘ చరిత్ర సుదీర్ఘ పాలన అనుభవం కలిగిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను రంగంలోకి దింపిందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే మేధావులను ఎన్నుకోవాలని పట్టభద్రులకు తుమ్మల పిలుపునిచ్చారు. ఖమ్మం నగరం గాంధీచౌక్ సెంటర్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుమ్మల పాల్గొని మాట్లాడారు. నల్గొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ని పార్టీ గెలిపించుకునేందుకు× పార్టీ శ్రేణులు విశేష కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు సర్వోత్తమ రెడ్డి మంచి అభ్యర్థిని ఆయన్ని గెలిపించుకోవాల్సిన అవసరం పట్టబద్రులపై ఉందన్నారు పట్టభద్రులందరూ సకాలంలో ఓటు నమోదు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని తుమ్మల కోరారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులన్నీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు ఓటు నమోదు కార్యక్రమాన్ని కీలకంగా భావించి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా నాయకులు కమ్మర్తపు మురళి సాదు రమేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు మరియు కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిండికేట్.. అంతా డూప్లికేట్..

- "ఫిక్స్డ్ రేట్లు - నో ఎక్స్ఛేంజ్ - నో రిటర్న్" అంటూ బోర్డులు..
- కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరి..
- ఫ్యాన్సీ నుంచి ఫుడ్ వరకు అంతా వలస వ్యాపారుల మాయాజాలం..
- అధికారుల పేరిట దౌర్జన్య వసూళ్లు.. బలవుతున్న సామాన్య జనం

మణుగూరు, అక్టోబర్ 31 (జనంసాక్షి): ప్రశాంతతకు నిలయమైన ఏజెన్సీ ప్రాంతం ఇప్పుడు అక్రమ వ్యాపార సామ్రాజ్యాల దోపిడీకి మణుగూరు కేంద్రంగా మారుతోంది. స్థానికుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, వేరే ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు వ్యాపారులు ఇక్కడి వ్యాపార రంగాలను తమ గుప్పిట్లోకి తీసుకున్నారు. ఫ్యాన్సీ, కిరాణం, బట్టలు, ఎలక్ట్రికల్, ఫుడ్ కోర్టులు.. ఇలా ఏ రంగాన్ని చూసినా వారిదే హవా. అయితే, ఇది ఉపాధి కోసం చేస్తున్న వ్యాపారం కాదు, పథకం ప్రకారం స్థానిక ప్రజల రక్తాన్ని పిండుతున్న నిలువు దోపిడీ సిండికేట్!

'స్థానిక' బడాబాబుల దోపిడీ :

వేరే ప్రాంతాల నుంచి వచ్చి ఫ్యాన్సీ, కిరాణం, బట్టలు, ఎలక్ట్రికల్, ఫుడ్ వ్యాపారాలు పెట్టుకున్న వారిపై ఈ స్థానిక బడాబాబులు హుకుం జారీ చేస్తున్నారు. "మా ప్రాంతంలో వ్యాపారం చేయాలంటే మేము చెప్పినట్టు వినాలి"అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

వలస వ్యాపారుల ముసుగులో స్థానిక సిండికేట్ 'బ్లాక్‌మెయిల్' దందా..

పోలీసు, ప్రెస్, అధికారుల పేరిట దౌర్జన్య వసూళ్లు.. బలవుతున్న సామాన్య జనం!

ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న వ్యాపార దోపిడీ వెనుక అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. బయటి ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారాలు చేసుకునే చిన్న, మధ్య తరహా వ్యాపారుల వెనుక ఉండి నడిపిస్తున్నది.. ఇక్కడి స్థానిక బడాబాబులే!

వార్తా లోపలి పేజీలో

పాడి రైతులకు వరప్రదాయిని 'కృత్రిమ గర్భధారణ

○డెమో ద్వారా వివరించిన పశు వైద్యాధికారి డాక్టర్ జి. నాగులు
○ఊటుకూరులో పశుసంవర్ధక శాఖ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు
○పాడి పశువుల సంరక్షణలో జాగ్రత్తలు వహిస్తేనే అధిక దిగుబడులు

కామేపల్లి, అక్టోబరు 31 (జనంసాక్షి): పాడి పశువుల పోషణలో ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ,సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా పాడి రైతులు ఆర్థికంగా బలోపేతం కావచ్చునని మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు పిలుపునిచ్చారు. శనివారం కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ,ఆత్మ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో పాడి రైతులకు కృత్రిమ గర్భధారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగులు రైతులకు ప్రత్యక్షంగా (డెమో ద్వారా) కృత్రిమ గర్భధారణ విధానం,దానికి ఉపయోగించే పరికరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సమగ్రంగా వివరించారు. పశువులు ఈతకు వచ్చిన సమయంలో పాటించాల్సిన పోషకాహార నియమాలు, గర్భధారణ సమయం నాటి నుంచి ఈనే వరకు రైతు వహించాల్సిన శ్రద్ధ గురించి ఆయన పలు కీలక సూచనలు చేశారు.సరైన జాతికి చెందిన వీర్యనాళికలను ఉపయోగించడం ద్వారా నాణ్యమైన పాలు ఇచ్చే పశుసంతతిని వృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ, పశు సంవర్ధక శాఖ ఏహెచ్ఓ బి. జగదీష్, శిరీషలతో పాటు ఊట్కూరు గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాడి రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో సీనియర్ సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ

ఖైదీలకు అందుతున్న వసతులు, ఆహార నాణ్యతపై ఆరా

దేవరకొండ, అక్టోబర్ 31 (జనంసాక్షి): దేవరకొండ ఉప కారాగారాన్ని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులోని మౌలిక వసతులు, ఖైదీలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న ఆహార నాణ్యత, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. ఉమామహేశ్వర్, కార్యదర్శి వనం జగదీశ్వర్, న్యాయవాదులు ఇంద్ర వరప్రసాద్, శ్రీకాంత్, సబ్ జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్, కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ శ్యామ్, ఎస్ ఐ సాకలమ్మ, జైలు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నీటి విడుదలతో రైతు పంటకు తీవ్ర నష్టం

○ఇష్టానుసారంగా వాల్వులు ఏర్పాటు చేసి నీటి వినియోగం..
○ఓవర్‌ఫ్లో నీటితో దిగువ పొలాలు మునక..
○ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై రైతు ఆవేదన

అశ్వాపురం అక్టోబర్ 31 (జనంసాక్షి): మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నీటి విడుదల, నియంత్రణ లోపాల కారణంగా గొల్లగూడెం గ్రామానికి చెందిన రైతు గజ్జి జనార్దన్ వరి పంట నీటమునిగి తీవ్రంగా నష్టపోయింది. కోతకు సిద్ధంగా ఉన్న పంట ఇప్పటికే తుపాను ప్రభావంతో వీచిన బలమైన గాలులకు నేలకొరగగా, పైభాగంలోని పొలాల నుంచి ఒక్కసారిగా విడుదలైన నీరు తన పొలంలోకి చేరి పంటను పూర్తిగా ముంచేసిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు సాగునీరు అందించడం అభినందనీయమేనని, అయితే నీటి వినియోగం, విడుదలపై సరైన నియంత్రణ లేకపోవడం వల్ల దిగువ ప్రాంత రైతులు నష్టపోతున్నారని జనార్దన్ పేర్కొన్నారు. ఎక్కడపడితే అక్కడ అనుమతులు లేకుండా వాల్వులు ఏర్పాటు చేసి కొందరు రైతులు విపరీతంగా నీటిని వినియోగిస్తున్నారని, దీంతో నీరు ఓవర్‌ఫ్లో అయి దిగువ ప్రాంతాలకు ఒక్కసారిగా చేరుతోందని ఆరోపించారు. నీటి ప్రవాహాన్ని నియంత్రించే వ్యవస్థ లేకపోవడంతో తనలాంటి రైతుల పంటలు ముంపునకు గురవుతున్నాయని వాపోయారు. గతంలో తన పొలం ఎండిపోయినప్పుడు సాగునీటి కోసం అడిగినా పైభాగంలోని రైతులు నీరు అందించేందుకు ముందుకు రాలేదని, ఇప్పుడు మాత్రం వారి పొలాల్లోని నీటిని ఒక్కసారిగా వదిలి తన పంటను ముంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వాల్వులు, లీకేజీలను గుర్తించి నియంత్రించాలని కోరారు. తుమ్మల చెరువుకు వెళ్లాల్సిన నీరు సక్రమంగా వెళ్లేలా, అవసరమైన ప్రాంతాల్లో మాత్రమే నిబంధనల ప్రకారం వాల్వులు ఏర్పాటు చేసి, నీటిని అవసరమైన మేరకు నిల్వ చేసి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సమస్య తన ఒక్కరి సమస్య కాదని, దిగువ ప్రాంతాల్లోని రైతులందరికీ నష్టం కలిగించే అంశమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు, పినపాక ఎమ్మెల్యే స్పందించి

క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరారు. తుపాను, నీటి ముంపు కారణంగా దెబ్బతిన్న తన వరి పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఒక రైతుకు సాగునీరు అందించే క్రమంలో మరో రైతు పంట నాశనం కాకూడదని, మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నీటి వినియోగంపై పటిష్టమైన నియంత్రణ ఏర్పాటు చేసి దిగువ ప్రాంత రైతుల పంటలను కాపాడాలని గజ్జి జనార్దన్ అధికారులను కోరారు.

గ్రామాల్లో ముదురుతున్న ఫ్లెక్సీల రాజకీయం!

చూపించుకోవడానికి ఫ్లెక్సీలను రాజకీయ ఆధిపత్యం గా ,రాజకీయ ఆయుధంగా వాడుతుంటారు. ఫ్లెక్సీలపై స్థానిక నాయకుల ఫోటోలు చిన్నగా వేయడం లేదా అసలు వేయకపోవడం వల్ల అహంభావ సమస్యలు తలెత్తుతుంటాయి. గ్రామ కూడళ్లు (జంక్షన్లు), బస్టాండ్లు వంటి ప్రధాన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు కట్టేందుకు వివిధ గ్రూపులు పోటీ పడటం కూడా ఫ్లెక్సీ వివాదాలకు ముఖ్య కారణంగా భావించవచ్చు. చిన్న విషయంగా మొదలైన ఫ్లెక్సీ గొడవలు, చివరకు కుటుంబాల మధ్య, వర్గాల మధ్య దీర్ఘకాలిక శత్రుత్వానికి దారితీస్తాయి. ఇరువర్గాలపై కేసులు నమోదు కావడం వల్ల యువత తమ భవిష్యత్తును, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు. గ్రామాల్లో ఇంతకుముందు ఎంతో స్నేహభావంగా ఉండే ప్రజలు చిన్నచిన్న ఫ్లెక్సీ వివాదాలు కారణంగా దీర్ఘకాలిక శత్రువులుగా మారుతున్నారు. ప్లాస్టిక్ లేదా వినైల్‌తో చేసే ఈ ఫ్లెక్సీలు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా నిబంధనలు కఠినతరం చేస్తే కొంతమేర ఘర్షణలు తగ్గే అవకాశం ఉంటుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఫ్లెక్సీలు కట్టుకోవడానికి గ్రామంలో ఒక నిర్దిష్టమైన ప్రాంతాన్ని మాత్రమే కేటాయించడం మంచిది. ఫ్లెక్సీల ఖర్చు, గొడవలను తగ్గించడానికి సోషల్ మీడియా లేదా డిజిటల్ మాధ్యమాలను వాడుకునేలా యువతలో మార్పు రావాలి. గ్రామ పెద్దలు, పోలీసులు కలిసి ఇరువర్గాలకు నచ్చజెప్పి శాంతి కమిటీలను ఏర్పాటుచేసి గ్రామాల్లో శాంతియుత వాతావరణం కల్పించాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యుల నియామకానికి చర్యలు

○ వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు..
○ రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపించొద్దు..
○ ఐటీడీఏ పీవో బి రాహుల్..

వెళ్లేలా ప్రేరేపించవద్దని స్పష్టం చేశారు. శనివారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ పరిధిలోని ఆసుపత్రులకు ప్రత్యేక నిధులు కేటాయించి, వాటి ద్వారా అత్యవసరంగా అవసరమైన వైద్య నిపుణులను నియమించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సోమవారం నాటికి ప్రతిపాదనలు తనకు అందించాలని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఆసుపత్రులు సక్రమంగా పనిచేసేలా చూడాలని పేర్కొన్నారు. రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. భద్రాచలంలో టీ-హబ్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించగా, మార్చి నెలలోపు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ టీ-హబ్ నోడల్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ టీ-హబ్ నోడల్ అధికారి డాక్టర్ సైదులు, వైద్య కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమార్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాధారుక్మిణి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ చైతన్య, డాక్టర్ రాజశేఖర్, సిబ్బంది రాము, పాయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యస్.బి.ఐ.టి. లో ఆధునిక ముద్రణ యంత్ర ఆవిష్కరణ

ఖమ్మం కార్పొరేషన్ అక్టోబర్ 31 (జనంసాక్షి) విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల ఆవరణలో ఆధునిక ముద్రణా యంత్రాన్ని ఆవిష్కరించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో

యంత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తమ రోజువారీ విధ్యాబ్యాసంలో బాగంగా నోట్‌బుక్స్, టెక్స్‌బుక్స్, హాల్‌టికెట్స్ తదితర విషయాలలో ముద్రణా ప్రాముఖ్యతను గమనించి కళాశాల ఆవరణలోనే ఆధునిక యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా సూచించారు. క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక టెక్నాలజీ ద్వారా నిర్వహించబడే "ఎర్లి ప్రింట్స" అనే యంత్రాన్ని కళాశాల ఆవరణలో అందుబాటులోకి తెచ్చినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ప్రింట్ కావలసిన విద్యార్థులు క్యు.ఆర్. కోడ్‌ను స్కాన్ చేసి డాక్యుమెంట్‌ను అప్‌లోడ్ చేయగా వివిధ సెట్టింగ్స్‌కు అనుగుణంగా ప్రింట్‌ను అందిస్తుందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.కళాశాలవిద్యార్థుల నిత్యఅవసరాలలో బాగంగా వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్‌కుమార్ తెలిపారు. ప్రింట్‌లకు విద్యార్థులు ఇతర వ్యక్తులపై ఆధారపడకుండా కళాశాల ఆవరణలోనే ముద్రణా యంత్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కేవలం విద్యకు సంబందించినవే కాకుండా వ్యక్తిగత విషయాల గోప్యతలో ఆధార్‌కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పాన్‌కార్డ్ వంటివి ఇతరుల చేతిలోకి వెళ్ళకుండా ఈ యంత్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిండికేట్.. అంతా డూప్లికేట్..

తామే సిండికేట్‌గా మారి, వలస వ్యాపారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ, వారిని పావులుగా వాడుకుంటూ ఏజెన్సీ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. గత్యంతరం లేక నాణ్యత లేని నాసిరకం వస్తువులను అధిక ధరలకు అమ్మక తప్పడం లేదని వలస వ్యాపారులు వాపోతున్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు.

చట్టం ఏం చెబుతోంది?:

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్యాకింగ్, ఎం.ఆర్.పి లేని నాసిరకం వస్తువులను తెచ్చి, “ఫిక్స్డ్ రేట్లు ? నో ఎక్స్ఛేంజ్ ? నో రిటర్న్” అంటూ బోర్డులు పెట్టి వినియోగదారులను మోసం చేయడం చట్టరీత్యా నేరం. వినియోగదారుల హక్కులను కాలరాస్తున్న ఈ దోపిడీని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ మామూళ్ల మత్తులో తనిఖీ చేయడం మరిచారు.లీగల్ మెట్రాలజీ చట్టం యాక్ట్, 2009 ఈ చట్టం ప్రకారం ప్యాక్ చేసిన ఏ వస్తువుపైనైనా ఎం.ఆర్.పి (గరిష్ట విక్రయ ధర), తయారీ తేదీ, బరువు, కస్టమర్ కేర్ నంబర్ స్పష్టంగా ఉండాలి. ఇవి లేకుండా వస్తువులను విక్రయించడం చట్టవిరుద్ధం.

కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, 2019 వస్తువు నచ్చకపోతే లేదా లోపం ఉంటే మార్చుకునే హక్కు వినియోగదారుడికి ఉంటుంది. “నో రిటర్న్ ? నో ఎక్స్ఛేంజ్” అని బోర్డులు పెట్టడం వినియోగదారుల చట్టం ప్రకారం ‘అక్రమ వ్యాపార పద్ధతి’ కిందకు వస్తుంది.వస్తువుపైనా ఎం.ఆర్.పి (గరిష్ట విక్రయ ధర),ఉన్న తర్వాత ఫిక్స్డ్ రేటు ఎందుకు పెడుతున్నారు. ప్యాక్ పై ఉన్న ధరకే అమ్మాలి కానీ నాణ్యత లేని నాసిరకం వస్తువులను ఫిక్సిడ్ రేట్ మాటున ఎక్కువ ధరకు అమ్మి వినియోగదారులను మోసం చేస్తున్నారు.

ప్రజల్లో చైతన్యం రావాలి:

కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు అడగాలి. ఎం.ఆర్.పి కంటే ఎక్కువ పైసా ఇచ్చేది లేదని తెగేసి చెప్పాలి. దందా చేస్తున్న వ్యాపారులను నిలదీయండి.మన ప్రాంతంలో ఉంటూ, మనల్ని దోచుకుంటూ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న ఈ ‘సిండికేట్ రాబందుల’ బండారం బయట పెట్టండి. బిల్లు ఇవ్వని వారిపై అధికారులకు ఫిర్యాదు చేయండి.ఇప్పటికైనా మేల్కొనండి.. నిలదీయండి!ఇది కేవలం వ్యాపారం కాదు, ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసే పెద్ద కుట్ర. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో లీగల్ మెట్రోలజీ, విజిలెన్స్ అధికారులు వెంటనే స్పందించి ఆర్థికంగా నష్టపోతున్న ఏజెన్సీ ప్రాంత వినియోగదారులను రక్షించాలి.

అగ్రిస్టాక్‌తో రైతులకు డిజిటల్ సేవలు..

అధిక లాభాలే లక్ష్యం

రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 31,(జనం సాక్షి):
అగ్రిస్టాక్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను జిల్లాలోని రైతులు సమర్థవంతంగా వినియోగించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మర్ ఐడీ, ఫార్మర్స్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు, విత్తనాలు, ఎరువులు సులభంగా అందుతాయని తెలిపారు. ఈ-నామ్ ద్వారా పంటల మార్కెట్ ధరలను ముందుగానే తెలుసుకుని డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసుకోవచ్చున్నారు. భూసారం, వాతావరణం, నీటిపారుదల వివరాలను సాంకేతికతతో తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. యువ రైతులను భాగస్వాములను చేస్తూ అగ్రిస్టాక్‌ను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, నాబార్డ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో జనగణన నిర్వహణకు సన్నాహాలు

- ○జిల్లాలో జనగణన 2027 రెండో విడత శిక్షణ కార్యక్రమం
- ○జనగణనను తప్పులు లేకుండా బాధ్యతయుతంగా నిర్వహించాలి
- ○కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట (జనంసాక్షి):
రెండో విడత జనాభా గణన-2027 శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతదేశంలో తొలిసారిగా జనగణన 2027ను డిజిటల్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఖచ్చితమైన జనాభా వివరాలను సేకరించడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా నిలిచింది. డిజిటల్ విధానంలో సమాచార నమోదు, ఎన్యూమ రేషన్ బ్లాకుల ఏర్పాటు, సబ్ బ్లాకుల విభజన, ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్ల కేటాయింపు వంటి అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు. జనాభా గణన విధానాలు, సాంకేతిక అంశాలు, బ్లాకుల విభజన, సమాచార సేకరణపై జిల్లా జనగణన ఇన్‌చార్జి ఇస్లావత్ హోబలాల్, మాస్టర్ ట్రైనర్ వై.జంగయ్య అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ కిషన్, అదనపు జిల్లా జనగణన అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీవోలు పాల్గొన్నారు.జనాబా గణన రెండో విడతలో ప్రతి వ్యక్తికి సంబంధించిన జనాభా వివరాలను 40 ప్రశ్నల ద్వారా సేకరిస్తారు. కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాకుల పరిధిలో ప్రతి వ్యక్తి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, బ్లాకుల విభజనను సక్రమంగా చేపట్టడం, డిజిటల్ విధానంలో సమాచారాన్ని నమోదు చేయడం, గణన ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయడంపై శిక్షణలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు.జనాభా గణనలో సాధారణ గృహాలు, సంస్థాగత గృహాలు, నిరాశ్రయుల వివరాలను సక్రమంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని శిక్షణలో వివరించారు. ముఖ్యంగా 2027 ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి నిరాశ్రయుల జనాభాను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గుర్తించి గణనలో చేర్చాల్సి ఉంటుందని తెలిపారు.అర్హులైన ఏ ఒక్క వ్యక్తి కూడా జనాభా గణన నుంచి మినహాయించబడకుండా అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.జనాభా గణనకు ముందు 15 రోజుల పాటు స్వీయ గణన ప్రక్రియ నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియలో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని జనగణన విజయవంతానికి సహకరించాలని అధికారులు కోరారు.జనగణన ద్వారా సేకరించే ఖచ్చితమైన జనాభా సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల రూప కల్పనకు కీలకంగా ఉపయోగపడుతుంది. జన గణన 2027 రెండో విడత జనగణనను తప్పులు లేకుండా, బాధ్యతయుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.

ఆగమోత్కూరు చెరువు కబ్జాకోరల్లో

నిలదీసిన కోయలపాడు వాసులు!

కబ్జా భూముల్లో పొలాలు.. మూగజీవాల మేతకు కష్టాలు

ఆగమోత్కూరు, కోయలపాడు రైతులకు జీవాధారమైన చెరువు

డయల్ 100 ద్వారా వేములపల్లి పోలీసులకు కంప్లైంట్

ఆక్రమణలు తొలగించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదు!

మాడుగులపల్లి, అక్టోబరు 31 (జనంసాక్షి):
మాడుగులపల్లి మండలం ఆగమోత్కూరు గ్రామ సరిహద్దులోని ప్రభుత్వ చెరువుపై ఆక్రమణదారుల కన్ను పడింది. చెరువు శివారు భూములను అక్రమంగా చదును చేస్తూ పొలాలుగా మార్చేస్తున్న వ్యవహారం శనివారం వెలుగు చూసింది. ఈ కబ్జా పర్వాన్ని గమనించిన పొరుగు గ్రామమైన కోయలపాడు నివాసితులు ఒక్కసారిగా చెరువు వద్దకు చేరుకుని ఆక్రమణ యత్నాలను గట్టిగా నిలదీసి అడ్డుకున్నారు.వ్యవసాయానికి, ఈ సందర్భంగా కోయిలపాడు గ్రామస్తులు మాట్లాడుతూ ఆగమోత్కూరు శివారులోని ఈ చెరువు నిండితే ఆగమోత్కూరుతో పాటు కోయలపాడు రెవెన్యూ పరిధిలోని పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందుతుందన్నారు రెండు గ్రామాల రైతులకు ఎంతో మేలు చేసే నీటి వనరును కొందరు స్వార్థపరులు తమ సొంత లాభం కోసం ఆక్రమించి పొలాలు చేసుకోవడం దుర్మార్గమన్నారు చెరువు ప్రాంతమంతా కబ్జాకు గురికావడంతో గ్రామానికి చెందిన పశువులు, మూగజీవాలు మేతకు వెళ్లేందుకు దారిలేక తీవ్ర అవస్థలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీస్, రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించాలి

ఆక్రమణ జరుగుతున్న భూములు రెవెన్యూ పరంగా మాడుగులపల్లి మండల పరిధిలో ఉన్నప్పటికీ, శాంతిభద్రతల పరంగా వేములపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తాయి. దీంతో కోయలపాడు వాసులు అప్రమత్తమై వెంటనే డయల్ 100 ద్వారా వేములపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు నమోదు చేయించారు స్వార్థ ప్రయోజనాల కోసం పబ్లిక్ ప్రాపర్టీ అయిన చెరువును నాశనం చేయడం సరికాదని స్థానికులు మండిపడ్డారు. మాడుగులపల్లి రెవెన్యూ అధికారులు, వేములపల్లి పోలీసులు వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి, చెరువు సరిహద్దులు తేల్చి ఆక్రమణలను శాశ్వతంగా తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

త్రివేణి పాఠశాలలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, ఇందిరా గాంధీ వర్ధంతి

ఖమ్మం, (జనంసాక్షి) :
త్రివేణి పాఠశాలలో భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్, ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం దేశంలోని సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారతదేశ సమైక్యతకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన ఐక్యత, ధైర్యం, నాయకత్వ లక్షణాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆమె నాయకత్వ పటిమను విద్యార్థులకు వివరించారు. దేశాభివృద్ధి పట్ల బాధ్యత, ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే లక్షణం, ప్రజాసేవ పట్ల నిబద్ధత వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సర్దార్ వల్లభభాయ్ పటేల్, ఇందిరా గాంధీ వేషధారణలతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని వారి జీవిత విశేషాలను ప్రసంగాల ద్వారా తెలియజేశారు. దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జాతీయ నాయకుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, బాలాజీ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యత పేరుతో అందరికీ విద్యను దూరం చేయకండి

కల్లూరు అక్టోబర్ 31(జనం సాక్షి)
నాణ్యమైన విద్యను అందిస్తామనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలను అందుబాటులో లేకుండా చేయడం సమంజసం కాదని, నాణ్యత పేరుతో అందరికీ విద్యను దూరం చేయొద్దని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రంజాన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కల్లూరులో టీఎస్ యుటిఎఫ్ మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు.కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధనలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానంలో భాగంగా పాఠశాలలను కుదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు .ప్రాథమిక పాఠశాలలకు మరణ శాసనంగా మారిన జీవో నెంబర్ 25న సవరించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు,50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయు లపై యాప్ ల భారాన్ని తొలగించాలని, బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని హాస్పిటల్స్ లో హెల్త్ కార్డుల పై నగదు రహిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.హెల్త్ కార్డుల జారీలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి అర్హులైన వారందరికీ హెల్త్ కార్డు లు అందజేయాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవి ఉపాద్యాయులకు మినిమం టైమ్స్ స్కేలను అమలు చేయాలని మోడల్ స్కూళ్లను ప్రభుత్వం పూర్తిగా తమ ఆధ్వర్యంలోకి తీసుకొని 010 పద్దు కింద ఉపాధ్యాయులందరికీ వేతనాలు అందించాలని, 317 జీవోను మోడల్ స్కూల్లో అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలో పండిట్ పి ఇ టీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పి నివేదిత , జిల్లా కార్యదర్శి కె విజయకుమార్ , అధ్యక్షులు కే ఆదినారాయణ స్వామి మండల కన్వీనర్ ఎఫ్ డబ్ల్యు ఎస్ కన్వీనర్ జి.సుధీర్ , సీనియర్ కార్యకర్త పొంగ శ్రీనివాస్ రెడ్డి గవర్నమెంట్ హై స్కూల్ పిడి భీమా పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో యథేచ్ఛగా చెట్ల నరికివేత!

పర్మిషన్లు లేకుండానే కట్టెలబట్టీలకు తరలింపు

అధికారులకు తెలిసినా పట్టనట్లే వ్యవహారం?

నిలువు నీడ కోల్పోతున్నామని మండల ప్రజల ఆవేదన

మాడుగులపల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి):
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమంగా చెట్లను నరికివేస్తూ కట్టెల వ్యాపారులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఎలాంటి అనుమతులు లేకుండానే ఎన్నో ఏళ్ల నాటి పెద్ద పెద్ద వృక్షాలను సైతం నేలకూలుస్తున్నారు.గ్రామాల్లో పచ్చదనానికి కారణమైన వృక్షాలను కొట్టివేసి, ట్రాక్టర్ల కొద్దీ లోడ్లతో కట్టెలబట్టీలకు తరలిస్తున్నారు. నిత్యం కళ్లముందే పదికి పైగా ట్రాక్టర్లలో కట్టెలు తరలిపోతున్నా సంబంధిత అధికారులు మాత్రం కనీసం కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చెట్లను నరికివేయడంతో పల్లెల్లో నిలువు నీడ లేకుండా పోతోందని, పర్యావరణం దెబ్బతింటోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసు న్నారు. ఈ అక్రమ రవాణాపై గ్రామస్తులు, పర్యావరణ ప్రేమికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, తమకేమీ తెలియనట్లే వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు ఇప్పటికే ఈ విషయమై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నా శాఖాపరమైన చర్యలు పూజ్యం ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి, మాడుగులపల్లి మండలంలో సాగుతున్న అక్రమ చెట్ల నరికివేతను తక్షణమే అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట (జనంసాక్షి):
దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.భారత ఉక్కుమనిషి,భారత తొలి ఉప ప్రధాన మంత్రి, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటి నుండే భారతదేశ స్వాతంత్రం కోసం కృషి చేశారని అన్నారు.మహాత్మా గాంధీ పిలుపుమేరకు స్వాతంత్ర ఉద్యమంలో, సహాయ నిరాకరణ ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు.నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తో కలిసి భారతదేశ స్వాతంత్రం కోసం పని చేశారని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు.భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత సంస్థానాల విలీనం సందర్భంగా హైదరాబాద్ నిజాం సంస్థానాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 17న విలీనం చేసిన తీరును అందరూ గుర్తు తెచ్చుకోవాలన్నారు.దేశ సమైక్యతను, సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడేందుకు కృషి చేయాలని పునరుద్ఘాటించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డిఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శం

భారతదేశానికి యువతే బలం- భారతజాతి ఐక్యతతోనే దేశాభివృద్ధి

జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట (జనంసాక్షి):
భారతదేశ ఉక్కుమనిషి,దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ కె.నరసింహ పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ ఉత్సాహంగా పరుగులో పాల్గొన్నారు.ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుంచి ఎస్వీ డిగ్రీ కళాశాల, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా పరుగు కొనసాగింది.అనంతరం సద్దుల చెరువు వద్ద ఏర్పాటు చేసిన వేదికపై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ, పోలీసు సిబ్బంది, యువతతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ 1947కు ముందు భారతదేశం అనేక చిన్న చిన్న రాజ్యాలు, సంస్థానాలుగా విభజించబడి ఉండేదని, వాటన్నింటినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి అఖండ భారతదేశ నిర్మాణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలోనూ ఆయన గొప్ప పాత్ర పోషించారని గుర్తుచేశారు.దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు.ప్రతి రంగంలో ఏటా అభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకు సాగితే, ఆ పురోగతి సమష్టిగా దేశాభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.మనకు దేశం ఏమిచ్చిందని ప్రశ్నించుకోవడం కంటే దేశానికి మనం ఏమి చేశామో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.వ్యక్తిగత అభివృద్ధి నుంచే దేశాభివృద్ధి ప్రారంభమవుతుందని, తాత్కాలిక ఆనందాలు, సుఖాల కోసం విలువైన సమయాన్ని వృథా చేయకుండా దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం క్రమశిక్షణతో కష్టపడాలని యువతకు సూచించారు. మహానుభావులు బోధించిన విధంగా లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహ చారి,టౌన్ సీఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచానికే పరిమితమైన హోంగార్డు దంపతులు

○ ఇద్దరికీ ఒకే నెలలో అనారోగ్యం..

○ వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం కోసం వేడుకోలు..

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)

భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మాడుగుల సత్యనారాయణ కుటుంబం అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఒకే నెలలో భార్యాభర్తలిద్దరికీ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో పడింది.ఈ నెల 4వ తేదీన సత్యనారాయణ భార్య రమాదేవికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రుల్లో చికిత్స అందించారు. అయినప్పటికీ ఆమె పూర్తిస్థాయిలో కోలుకోక మంచానికే పరిమితమయ్యారు. ఈ క్రమంలో ఈ నెల 14వ తేదీన సత్యనారాయణకు కూడా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన సైతం అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబంలో ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సత్యనారాయణకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె ఎం.ఫార్మసీ చదువుతుండగా, రెండో కుమార్తె బీటెక్ పూర్తి చేసింది. తల్లిదండ్రులిద్దరూ అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ పోషణ, వైద్య ఖర్చులు భారంగా మారాయి. పిల్లల భవిష్యత్తు కూడా ఆందోళనకరంగా మారింది. ఈ నేపథ్యంలో ఆపదలో ఉన్న హోంగార్డు కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నారు. ఆర్థిక సహాయం అందించదలచిన వారు 7780674201 నంబర్‌కు ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పంపించవచ్చు. చిన్న మొత్తంలో చేసే సహాయం సైతం ఆ కుటుంబానికి ఎంతో ఊరటనిస్తుందని విజ్ఞప్తి చేస్తున్నారు.

గందె ప్రవీణ్ ను సత్కరించిన సిద్ధంశెట్టి

ఖమ్మం కార్పొరేషన్ అక్టోబర్ 31(జనంసాక్షి)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మర్చంట్ సెల్ అధ్యక్షుడిగా గందె ప్రవీణ్ ను నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, సిద్ధంశెట్టి శ్రీకాంత్, మిత్ర బృందం ప్రవీణ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నూతి సత్యనారాయణ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. గందె ప్రవీణ్ నిత్యం ప్రజలలో ఉండి, సేవ చేస్తూ, మంచి పేరుతో పాటు, ఉన్నత పదవులు దక్కించుకోవాలని కోరారు. సిద్ధంశెట్టి శ్రీకాంత్, కోడుమూరు భద్రయ్య , చెడి జనార్ధన్ , బెల్లంపల్లి వెంకట సుబ్బారావు , పి. బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశాలకు పూర్తి సమాచారంతో

అధికారులు హాజరుకావాలి

- ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యంపై వార్డు సభ్యుడు బండారు శరత్‌బాబు అసంతృప్తి

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)

సమీక్ష సమావేశాలకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరై ప్రజా సమస్యలపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని భద్రాచలం నాలుగో వార్డు సభ్యుడు బండారు శరత్‌బాబు కోరారు. శుక్రవారం నిర్వహించిన భద్రాచలం మండల సమీక్ష సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరత్‌బాబు మాట్లాడుతూ సమీక్ష సమావేశాలకు పూర్తి సమాచారంతో రావాలని పలుమార్లు సూచించినప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా జారీ చేయాల్సిన ధ్రువీకరణ పత్రాల్లో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. అలాగే పట్టణంలోని మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలను తక్షణమే మరమ్మతులు చేయడంతో పాటు ఇతర పట్టణ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్, ఎంపీడీవో, సొసైటీ చైర్మన్, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

నవంబర్ 7 వరకు ప్రవేశాలకు అవకాశం..

ఆరు కోర్సుల్లో సీట్లు..

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జాన్ మిల్టన్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. కళాశాలలో ఎం.ఎస్సీ కెమిస్ట్రీ, ఎం.ఎస్సీ ఫిజిక్స్, ఎం.ఏ తెలుగు, ఎం.ఏ ఇంగ్లీష్, ఎం.ఏ ఎకనామిక్స్, ఎం.కాం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. టీజీ సీపీగెట్?2026 నిబంధనల ప్రకారం అర్హులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ప్రవేశాలకు నవంబర్ 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రవేశాల సమయంలో విద్యార్థులు ర్యాంకు కార్డుతో పాటు పదో తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, డిగ్రీ ఒరిజినల్ లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, కన్సాలిడేటెడ్ మార్కుల మెమో, స్టడీ సర్టిఫికెట్లు, బదిలీ ధ్రువీకరణ పత్రం, వర్తించే వారికి కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, అవసరమైన వారికి ఈక్వివలెన్స్ సర్టిఫికెట్ ఒరిజినల్స్ సమర్పించాలని సూచించారు. పీజీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

ధారావత్ చందు నాయక్ కుటుంబంలో

అంబరాన్నంటిన పెళ్లి సందడి

- అంగరంగ వైభవంగా నిశ్చితార్థ వేడుక..

- భారీగా తరలివచ్చిన అతిథులు, ప్రముఖులు..

బూర్గంపహాడ్ అక్టోబర్ 31 (జనంసాక్షి)

ధారావత్ చందు నాయక్ కుటుంబంలో పెళ్లి సందడి అంబరా న్నంటింది. వసుంధర అంజలి ఫీలింగ్ స్టేషన్, ఆటోమోటివ్స్, పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ధరావత్ చందు నాయక్ కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకల్లో భాగంగా నిర్వహించిన నిశ్చితార్థ కార్యక్రమం అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా జరిగింది. వేడుకకు అతిథి మహారాజులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంశం కాబోయే వధూవరుల సేవాభావం. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో వారు ముందుకు సాగడం పలువురి ప్రశంసలు అందుకుంది. జీవితంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్న సమయంలోనే సమాజ సేవకు ప్రాధాన్యతనివ్వడం ఆదర్శనీయమని అతిథులు అభినందించారు. ఆటపాటలు, ఆత్మీయ పలకరింపులు, ఆనందోత్సాహాల మధ్య నిశ్చితార్థ వేడుక వైభవంగా సాగింది. నూతన జీవితంలోకి అడుగుపెట్టబోతున్న వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అతిథులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

పౌర హక్కులపై సమాజంలో అవగాహన పెరగాలి

తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ డి.సోంలాల్ పిలుపు

ఘనంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధ్వారంలో సదస్సు

కామేపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):

రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై సమాజంలోని ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంచుకోవాలని, హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించవద్దని కామేపల్లి తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ డి.సోంలాల్ కోరారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్ అధ్యక్షతన,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోపౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అధికారులు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా లభించే చట్టపరమైన హక్కులు, పరిరక్షణ చట్టాల గురించి వివరంగా వివరించారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ ఫలాలు చివరి శ్రేణి లబ్ధిదారునికి చేరినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ?ముచ్చర్ల వసతిగృహ సంక్షేమ అధికారి చింతకాయల కృష్ణ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిపై విస్తృత ప్రచారం కల్పించి అర్హులందరికీ వర్తించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఎస్సీ చట్టాలు, రక్షణ నిబంధనలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

జాజిరెడ్డిగూడెం (జనం సాక్షి): భారత మొదటి ఉప ప్రధాని, 'ఉక్కుమనిషి', దేశాన్ని సమైక్యంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించి, హైదరాబాదు రాష్ట్రాన్ని విలీనం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ లో 'జాతీయ ఏక్తా దివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్ మాట్లాడుతూ.. దేశాన్ని ముక్కలు కాకుండా ఏకం చేయడంలో సర్దార్ పటేల్ చూపిన తెగువ, దార్శనికత చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, స్నేహ లత, సంధ్యా రాణి, సూర్య, హరీశ్, మాధవి, లింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుత పౌరులుగా ఎదిగేందుకు విద్య అవసరం

అసిస్టెంట్ కలెక్టర్ పరాజ్ కుమార్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 31 (జనంసాక్షి): విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగం, ఉపాధి పొందేందుకు మాత్రమే పరిమితం చేయకుండా, ఉత్తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుని సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని అసిస్టెంట్ కలెక్టర్ పరాజ్ కుమార్ సూచించారు.
2026?27 విద్యా సంవత్సరానికి తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలల్లోని 8వ తరగతిని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎస్ఓఈ)గా ఎంపిక చేసిన సందర్భంగా శనివారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అసిస్టెంట్ కలెక్టర్ పరాజ్ కుమార్ ఎస్ఓఈ తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం అతిథులు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరాజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు పేదరికం, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదల, అంకితభావంతో చదువును కొనసాగించాలని సూచించారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవడంతో పాటు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ఆ గ్రామంలోని పిల్లల విద్యాభివృద్ధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్య అంటే కేవలం ఉపాధి లేదా ఉద్యోగం సంపాదించడం మాత్రమే కాదని, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడం, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగడం కూడా విద్యలో భాగమని వివరించారు. ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సమయపాలన పాటిస్తూ చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించగలరన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి వెలికితీయాలని సూచించారు. తమలో ప్రతిభ, ఆత్మవిశ్వాసం ఉంటే ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువు అంటే కేవలం పుస్తకాల్లోని విషయాలను నేర్చుకోవడం మాత్రమే కాదని, సమాజంపై అవగాహన పెంచుకుని అన్ని రంగాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. రీజినల్ కోఆర్డినేటర్ వెంకట్రామయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం పీఆర్, మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక ప్రవర్తన, సామాజిక బాధ్యతతో పాటు నీతి, నిజాయితీ వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. పట్టుదలతో కృషి చేస్తే తమ కలలను సాకారం చేసుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ.. తమ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవకాశం లభించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ పెట్టి క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ టీమ్ సభ్యులు సీతారాములు, రవూఫ్, మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ అఖిల, గర్ల్స్-2 ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, కారేపల్లి గర్ల్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జె. అరుణకుమారి, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, జే ఐ హెచ్ మహిళా విభాగం పీఆర్ కన్వీనర్ హాజీరా సదఫ్ కళాశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే పేద మహిళ ఇంటి కూల్చివేత

❑నోటీసులు ఇవ్వకుండా ఆస్తి ధ్వంసం..

❑బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి డిమాండ్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 31 (జనంసాక్షి):
తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన నందిపాటి నిర్మల (ఎస్సీ?మాదిగ) గత 20 ఏళ్లుగా నివసిస్తున్న ఇంటిని ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కుటుంబ సభ్యులు లేని సమయంలో కూల్చివేశారని బాధితురాలు ఆరోపించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. తమ తాతల కాలం నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తికి సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలు, హక్కుల ఆధారాలు ఉన్నాయని, ఆస్తి వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ తమ వాదన వినకుండా కూల్చివేతకు పాల్పడటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రామసహాయం హరిత రెడ్డి ప్రోద్బలంతో గొర్రెపాటి దర్గయ్య తమ కుటుంబాన్ని వేధిస్తున్నారని, అధికారుల సహకారంతో నివాస ఆస్తిని, మంచినీటి వసతులను ధ్వంసం చేశారని ఆరోపించారు. తహసీల్దార్, గ్రామపంచాయతీ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కోర్టులో వివాదం పెండింగ్‌లో ఉండగా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పేద మహిళ నివాసాన్ని కూల్చివేయడంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నందిపాటి నిర్మల డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విజయలక్ష్మి సేవలు అమోఘం

❑ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన ఆదర్శ ఉపాధ్యాయురాలు

❑రిటైర్మెంట్ సభలో ఎంఈఓ ఎన్. బాబు

తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :
తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకిపాటి విజయలక్ష్మి విద్యార్థులకు అందించిన సేవలు అమోఘమని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఎన్. బాబు కొనియాడారు. శనివారం ఆమె పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎన్. బాబు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా భావించి, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విజయలక్ష్మి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఆమె సేవలు భావితరాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సీపీఎం మండల నాయకుడు తుల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి బాధ్యతాయుతమైన వృత్తిలో విజయలక్ష్మి అంకితభావంతో పనిచేశారని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. పదవీ విరమణ పొందినప్పటికీ సమాజానికి, విద్యార్థులకు ఆమె అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయలక్ష్మిని శాలువాలతో ఘనంగా సన్మానించి పూలమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఆమె భవిష్యత్తు జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, వార్డెన్ శ్రీలత, నరేష్, పూలన్ దేవి, ఉపాధ్యాయులు లక్ష్మి, వీరబాబు, కొమ్ము వెన్నెల, కొమ్ము సునీత, కళ్యాణి కుమారి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించిన ఉపాధ్యాయురాలిగా విజయలక్ష్మి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పలువురు పేర్కొన్నారు.

సర్దార్ పటేల్ ఆశయాలతో జాతి ఐక్యతకు కృషి చేయాలి

ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)
దేశ సమగ్రత, సమైక్యత కోసం విశేష కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ జాతి ఐక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో పీవో పాల్గొన్నారు. ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐటీడీఏ అధికారులు, సిబ్బందితో జాతి ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను ఏకీకృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పటేల్ దేశ సమైక్యతకు మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. గిరిజన ప్రజలంతా ఐక్యతా భావంతో మెలగాలని, దేశం కోసం పోరాడిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఈఈ మధుకర్, ఏసీఎంఓ రమేష్, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏపీవో పవర్ వేణు, పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఎల్‌టీఆర్ డీటీ మణిధర్, ఏటీడీవో రాధమ్మ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యత పేరుతో విద్యను దూరం చేయొద్దు

○జీవో నెం. 25ను వెంటనే సవరించాలి
○పీఆర్సీ నివేదికను తెప్పించి, 2023 జూలై నుంచి అమలు చేయాలి
○టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

కల్లూరు, (జనంసాక్షి): నాణ్యమైన విద్య పేరుతో ప్రభుత్వ పాఠశాలలను సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేయొద్దని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కల్లూరు కమిటీ సమావేశం స్థానిక మండల అధ్యక్షులు కె. ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ రంజాన్ మాట్లాడుతూ... విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలు అందరికీ అందుబాటులో ఉండాలని, నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అయితే, కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పాఠశాలలను కుదించే ప్రయత్నాలు సాగుతున్నాయని విమర్శించారు. అవసరమైన ప్రాంతాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని, అయితే ఆ పేరుతో ప్రస్తుతం ఉన్న బడులను మూసివేస్తే తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ప్రాథమిక పాఠశాలలకు మరణశాసనంగా మారిన జీవో నెం. 25ను వెంటనే సవరించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను, 50 మంది విద్యార్థులు దాటిన చోట తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని

డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని, ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడిని తగ్గించాలని కోరారు. అన్ని జిల్లాల్లో, మండలాల్లో ఖాళీగా ఉన్న విద్యాధికారుల పోస్టులను వెంటనే మంజూరు చేసి భర్తీ చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని సూచించారు. తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించుకుని 2023 జూలై 1 నుండి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీపై ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ నెలలో మరోసారి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత చికిత్స అందేలా చూడాలని, కార్డుల జారీలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. జీవో నెం. 317 బాధితులకు న్యాయం చేస్తామన్న హామీని నెరవేర్చాలని, ఉపశమనం కోసం ఇచ్చిన జీవో నెం. 190ని అమలు చేయాలని అన్నారు. సీపీఎస్ రద్దు చేసి, మెమో నెం. 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, మోడల్ స్కూళ్లను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుని 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, జ్యోతిబాపూలే బీసీ గురుకులాల టైంటేబుల్‌ను సవరించడంతో పాటు సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నివేదిత, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. విజయకుమార్, మండల కన్వీనర్ జి. సుధీర్, సీనియర్ కార్యకర్త పొంగ శ్రీనివాస్ రెడ్డి, పీడీ భీమా, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

టేకులపల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి): ఏఐటీయూసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకుడు గుగులోత్ రామ్ చందర్ ముందు గా ఏఐటీయూసీ జెండను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐటీయూసీ 107 సంవత్సరాల చరిత్ర కలిగి కార్మికుల పక్షాన పోరాటం నిరంతరముగా జరుపుతూ వస్తుందన్నారు. పోరాటాల ఫలితాలు కార్మికులకు ఎన్నో విజయాలను సాధించిన ఘన చరిత్ర ఉందన్నారు. పోరాటాలు ద్వారానే గెలుపు సాధ్యమవుతుందని కార్మికుల హక్కుల పరిరక్షణ వారికి న్యాయమైన ప్రతి ఫలాలు

అందించేందుకు ఏఐటీయూసీ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కార్మికుల పక్షాన సింగరేణి, ఆర్టీసీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయి గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించి ఎన్నో హక్కుల కొరకు పోరాటం చేస్తుందని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల కొరకు నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎజ్జు భాస్కర్, కోటేష్, కృష్ణ, బద్రు, మోహన్,రాజా, మోతిలాల్, కుమార్, రాజేష్, మురళి, నరేందర్, నరేష్ సోనీ, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

లోయపల్లిలో మహిళా సంఘం భవన నిర్మాణ పనుల పరిశీలన

జూలూరుపాడు జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి): జాజిరెడ్డిగూడెం మండలంలోని లోయపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న మహిళా సంఘం భవన నిర్మాణ పనులను సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వల్లపు గంగయ్య, వీబీజీ రామ్‌జీ ఈసీ మహేష్ శనివారం పరిశీలించారు. అలాగే గ్రామంలో పాటు నాణ్యతండాలలో జలసిరి పనులను పరిశీలించి తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి మాధవారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆరె సైదులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటమే ఏ ఐ టి యు సి లక్ష్యం

ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. రాజారాం

తుంగతుర్తి అక్టోబర్ 31 (జనంసాక్షి) కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఏఐటియుసి పోరాటం చేస్తుందని కార్మిక ఉద్యమాల రథసారధి ఏఐటీయూసీ

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారావు అన్నారు, శనివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ 107 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటైన సభలో మాట్లాడారు 1920 అక్టోబర్ 31న ముంబయి నగరం లో స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ జోహార్ లాల్ నెహ్రూ తదితర నాయకుల నాయకత్వంలో పురుడు పోసుకున్న ఏఐటీయూసీ నాడు బ్రిటిష్ పాలకుల శ్రమ దోపిడీ వ్యతిరేకంగా పోరాటాలు చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుండి తరిమి కొట్టడంలో కీలకపాత్ర వహించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు, స్వతంత్ర అనంతరం పని గంటలు తగ్గించాలని అదే విధంగా శ్రమకు తగిన ఫలితం రావాలని సుదీర్ఘంగా పోరాటం నిర్వహిస్తున్నది అని అన్నారు, కార్మికుల సంక్షేమ కోసం అనేక చట్టాలు రావడానికి ఏఐటియుసి పోరాటాలే కారణమని ఈ సందర్భంగా గుర్తు చేశారు, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోళ్లను తక్షణమే రద్దుచేసి కార్మిక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి కార్మికుల ను ఆదుకోవాలని అన్నారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకురి శ్యాంసుందర్ మాట్లాడుతూ ఏఐటియుసి పోరాటాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తిరిగి కొట్టడంలో కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు, అంతకుముందు సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఏఐటియుసి ఉపాధ్యక్షులు బొంకూర్ శ్యాంసుందర్ జెండా ఆవిష్కరణ చేశారు, బజార్ ముఠా హమాలి యూనియన్ వద్ద గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, అన్నారం హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో పాల్వాయి పున్నయ్య జెండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు కోట రామస్వామి కార్మికుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు.ఏ ఐ వై ఎఫ్ నాయకులు మనోజ్ కుమార్ ఏఐటీయూసీ నాయకులు గూడ నరసయ్య బొంకురి ఐలయ్య, మల్లెపాక లక్ష్మయ్య, సుధాకర్, వీరస్వామి ,సురేష్ ,నజీర్ ,వెంకన్న ,హైమద్, బిక్షపతి, ఆంద్రయ, ఎల్లయ్య, ఈశ్వర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గురువు కుటుంబానికి పూర్వవిద్యార్థుల సాయం

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి): బొల్లంపల్లి గ్రామానికి చెందిన, అర్వపల్లిలోని చైతన్యభారతి విద్యామందిర్ కరస్పాండెంట్ కేసగాని మహేశ్వర్ ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందారు. ఆ పాఠశాలలో

2012-13 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ముందుకు వచ్చి, తమ గురువు కుటుంబానికి అండగా నిలిచారు. అందరూ కలిసి రూ.16,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కొరిపెల్లి అనూష, కుంభం మౌనిక, పాల్లాయి న??ష్, లింగంపల్లి ఉమ, సోని, చంద్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 31, (జనంసాక్షి) లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల తండా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చేపూరి బ్రహ్మచారి పుట్టినరోజు సందర్భంగా.. వైరా లయన్స్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.?శ్రీ సాయి సుధా హాస్పిటల్ పాల్వంచ మరియు లయన్ డాక్టర్ బి. సుధాకర్ రావు ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని కొనియాడారు. తాను కిన్నెరసాని లయన్స్ క్లబ్ జి.ఎల్.టి.గా మరియు లయన్స్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గా ఈ శిబిరం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, సీనియర్ ఆప్టోమెట్రిస్ట్, లయన్ ఉండ్రు శ్యాంబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం గా నిర్వహిస్తామని, ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చేపూరి బ్రహ్మచారిని, ట్రెజరర్ లయన్ మాడిశెట్టి రాజ మనోహర్ లను ఆయన అభినందించారు. రేగళ్ల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బి. పూర్ణచంద్ మాట్లాడుతూ.. తమ పంచాయతీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ శిబిరంలో ఐ డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు 90 మంది, గ్రామస్తులు 80 మంది కలిపి మొత్తం 170 మందికి ఐ స్క్రీనింగ్ చేశారు. వీరిలో కంటి సమస్యలు ఉన్న 15 మందిని ఆపరేషన్ల నిమిత్తం వైరా లయన్స్ ఐ హాస్పిటల్ కు తరలించనున్నట్లు

తెలిపారు. మిగిలిన అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్ళు, కంటి చుక్కల మందులు పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో జోన్ 3 ఛైర్పర్సన్ లయన్ కేదారేశ్వరరావు, పాల్వంచ కిన్నెరసాని ట్రెజరర్ లయన్ మాడిశెట్టి రాజ మనోహర్, క్లబ్ జి.ఎస్.టి. ఎ.ఎమ్.డి. రంజాన్, పాల్వంచ పవర్ ప్రెసిడెంట్ చావా రమణ, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం. గుగులోత్ హరి, ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ గుగులోత్ రవి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీకి

కాంగ్రెస్ నేతల ఘన నివాళి

అశ్వాపురంలో 42వ వర్ధంతి కార్యక్రమం నిర్వహణ

అశ్వాపురం అక్టోబర్ 31 (జనంసాక్షి):
భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఊసా అనిల్ కుమార్, వేములపల్లి రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కాకా రాములు, డైరెక్టర్ తెల్లం వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ సభ్యుడు ఓరుగంటి భిక్షమయ్య, సర్పంచ్ మచ్చా నరసింహారావు, మాదినేని రాంబాబు, బట్టా సత్యనారాయణ, కొండాబత్తుల ఉపేందర్, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, సామకూరి వెంకన్న, భూక్యా కాళిదాసు, వేముల విజయ్, తెల్లం నాగరాజు, తెల్లం వెంకటేశ్వర్లు, పద్దం నరసింహారావు, కంటెం నవీన్, కొండూరు పాపయ్య, కొండూరు సైదులు, నందిపాటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

బొమ్మలరామారం అక్టోబర్ 31 (జనంసాక్షి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృపా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చీర సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు యాంజాల కళ, సర్పంచులు కృష్ణా నాయక్, వెంకటేష్ నాయక్ , రజిత రమేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు వెంకటేష్ , ఫిషెర్ మెన్ కమిటీ మండల చైర్మన్ కనకరాజు, మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుధాకర్ ,గ్రామశాఖ అధ్యక్షులు బాలకృష్ణ , ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్, నాయకులు మహేష్ , పాండు కనకరాజు, కిషోర్ , సుధాకర్, లోక్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మలరామారంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బొమ్మలరామారం అక్టోబర్ 31 (జనంసాక్షి)
ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బొమ్మలరామారం మండలం మరియాల గ్రామంలోబి ఏఐటియుసి మండల అధ్యక్షుడు అధ్యక్షుడు రాగుల భాస్కర్ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయుసీ జెండా ముందుండి పోరాడుతుందని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. లేబర్ కార్మికులకు, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ బీమాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మన్నె శ్రీధర్, మచ్చ శ్రీనివాస్, సంగి పోచయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాల జాబితాలో గుర్రంపోడుకు చోటు కల్పించాలి

ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు పీజీఆర్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

గుర్రంపోడు అక్టోబర్ 31 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో గుర్రంపోడు మండలానికి చోటు కల్పించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు స్పందించారు. మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గుర్రంపోడును కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్ ఆధ్వర్యంలో, నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు గుర్రంపోడు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మండలానికి చోటు కల్పించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, పంటలపై ప్రభావం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని గుర్రంపోడును కరువు మండలంగా ప్రకటించి రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ, సంక్షేమ చర్యలు అందేలా చూడాలని కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి గుర్రంపోడు మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, కురుమాల్ రెడ్డి, బచ్చునబోయిన శ్రీను, మల్లేష్, వేముల యాదయ్య, పోలే రామచంద్రం, వెంకట్ రెడ్డి, శ్రీరాములు, మేక రఘుపతి రెడ్డి, మారపాక వెంకటయ్య, చంద్రయ్య, ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

గురువను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

హాలియా:అక్టోబర్ 31 (జనంసాక్షి)
జిల్లా పరిషత్ హై స్కూల్, హాలియాలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా సుదీర్ఘకాలం విద్యా సేవలందించిన శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి గారు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయన పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. 1997–98 విద్యా సంవత్సరంలో 9వ తరగతిలో, తర్వాత 1998?99 సంవత్సరంలో 10వ తరగతిలో చదువుకున్న విద్యార్థులు ఆయనను ఆత్మీయంగా కలిసి పాదాభివందనం చేసి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, జీవిత విలువలను నేర్పినందుకు గురువుగారికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన అందించిన విద్య, ప్రోత్సాహం, ప్రేమాభిమానాలు శిష్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పూర్వ విద్యార్థులు అన్నారు. ఉద్యోగ బాధ్యతల నుంచి విరమించినప్పటికీ, వారి హృదయాల్లో ఆయన గురుస్థానం ఎప్పటికీ పదిలమేనని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణారెడ్డి గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని పూర్వ విద్యార్థులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.? జిల్లా పరిషత్ హై స్కూల్, హాలియాలో 1998?99 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన మీ ప్రియ శిష్యులు ఈ కార్యక్రమంలో అనుముల మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు పోలా సైదులు సురభి రాంబాబు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు శాఖలో 38 సంవత్సరాలు సేవలందించడం అభినందనీయం: బీర్ల ఐలయ్య

○సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
○సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత
○సన్మానిస్తున్న ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి

తుర్కపల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి)
విద్యుత్ శాఖలో 38 సంవత్సరాలుగా సేవలందించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో 38 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన విద్యుత్తు లైన్మెన్ తొలిచుక్క శ్యాం కుమార్ మాధవిల ఉద్యోగ పదవి విరమణ అభినందన సత్కార సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 38 సంవత్సరాలు సుదీర్ఘంగా అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగ విరమణ తప్పదని అన్నారు .ఆయన రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాల తో సుఖ సంతోషాలతో 100 సంవత్సరాలు జీవించాలని శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని కోరుకుంటున్నట్టు తెలిపారు. విద్యుత్ శాఖ డి ఈ సంగం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1987 డిసెంబర్ 16వ తేదీన విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ గా ఆర్డర్ తీసుకున్న కుమారస్వామి తుర్కపల్లి మండల ఆల్రౌండ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అన్ని గ్రామాల్లో విధులు నిర్వహించి 1998 జూన్ 1 నా పర్మనెంట్ జూనియర్ లైన్మెన్ ఆర్డర్ సూర్యాపేట డివిజన్ అర్వపల్లి సబ్ స్టేషన్ లో 14 నెలలు విధులు నిర్వహించినట్లు, 1999 భువనగిరి డివిజన్ జూనియర్ లైన్మెన్ గా తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు, 2003లో తిరుమలపూర్ లో మూడు సంవత్సరాలు, 2006లో బొమ్మల రామారం మండలం హాజీపూర్ లో రెండు సంవత్సరాలు, లైన్మెన్ గా విధులు నిర్వహించి 2008 నుండి తిరుమలపురం లో ఐదు సంవత్సరాలు, వీరారెడ్డిపల్లిలో నాలుగు సంవత్సరాలు ,ఇబ్రహీంపురం కోనాపురం గ్రామాల్లో విధులు నిర్వహించి రిటైర్మెంట్ అవుతున్నట్లు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు తన గ్రామంలో కల దేవాలయానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను మన్ననలను పొందాలని అన్నారు. గ్రామంలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, ఏడి పానుగంటి రవీందర్, పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, ఏ ఈ బిక్షపతి, తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు, ఉపాధ్యక్షులు వేముల సుధాకర్, భాస్కర్ రాజ్, ప్రధాన కార్యదర్శి కొట్టాల యాదగిరి, సంయుక్త కార్యదర్శి రామచందర్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ మల్లేష్ యాదవ్, సర్పంచులు సోముల వెంకటేశం, శివరాత్రి లావణ్య జహంగీర్, సోన్నాయిల రఘు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం

అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 31 (జనంసాక్షి)
నవంబర్ 6 తర్వాత కూడా వరంగల్? నల్గొండ?ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందని అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ తో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో మంచి పురోగతి సాధించారని అధికారులను అభినందించారు. అయితే నవంబర్ 6 చివరి తేదీగా భావించి రాజకీయ పార్టీల నుంచి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, మరోవైపు అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కూడా వేగవంతం కావాల్సి ఉందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఫారం-18 దరఖాస్తుల స్వీకరణతో పాటు వాటి పరిశీలనను వేగవంతం చేయాలని సూచించారు.

2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరు నమోదుకు అర్హులని, అదే తేదీన డిగ్రీ పరీక్షల ఫలితాలు ప్రకటించబడిన వారు కూడా అర్హులేనని తెలిపారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ అందుబాటులో లేని సందర్భాల్లో సంబంధిత విద్యాసంస్థ అధిపతి ధృవీకరించిన సర్టిఫికెట్‌ను కూడా పరిశీలనకు స్వీకరించవచ్చని తెలిపారు. విద్యార్హత ధృవీకరణతో పాటు దరఖాస్తుదారుల సాధారణ నివాస స్థితిని క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియను అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమర్ధవంతంగా నిర్వహించిన తీరును అభినందించారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం బీఎల్ఓలందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో నివాస ధృవీకరణను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు నవంబర్ 6తో ముగిసిపోదని, ఆ తేదీ తర్వాత కూడా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల రూపంలో దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు కూడా ఫారం-18 దరఖాస్తులు సమర్పించవచ్చని, నిబంధనల ప్రకారం వాటిని స్వీకరించడం జరుగుతుందని వివరించారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, పట్టభద్రులకు, క్షేత్రస్థాయి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.

బీఎల్ఓల ప్రధాన బాధ్యత దరఖాస్తుదారుల నివాస స్థితిని క్షేత్రస్థాయిలో ధృవీకరించడమేనని తెలిపారు. ఒకే ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు రావడం, ఒకే ఐడీ ద్వారా వందల సంఖ్యలో దరఖాస్తులు సమర్పించడం వంటి సందర్భాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. ఒకే ఐడీ ద్వారా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినప్పుడు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను ధృవీకరించిన తర్వాతే ఆమోదించాలని సూచించారు. అనుమానాస్పద దరఖాస్తుల విషయంలో క్షేత్రస్థాయి విచారణ చేపడుతూనే, అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావచ్చనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

ఫారం-18 దరఖాస్తుల పరిశీలన అనంతరం పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా అత్యంత జాగ్రత్తగా ప్రణాళిక రూపొందించి చేపట్టాలని సూచించారు. ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా పోలింగ్ కేంద్రం ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని, అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులను ముందుగానే గుర్తించాలని తెలిపారు.

ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని, డబుల్ ఓటు నమోదు చేసుకునే వారిపై శిక్షార్హమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ× వరంగల్?నల్గొండ?ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.

2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈసారి జిల్లాలో 1.5 లక్షలకు పైగా పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ప్రస్తుత ప్రక్రియలో తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.

2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు నమోదుకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసేందుకు కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి నివాస స్థితిని ధృవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని తెలిపారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ× ఫారం-18 దరఖాస్తుల విచారణ బాధ్యతలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), సీనియర్ అసిస్టెంట్ కేడర్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో అందిన ఫారం-18 దరఖాస్తులను ప్రతిరోజూ డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు.క్షేత్రస్థాయి అధికారులు బూత్ స్థాయి అధికారుల సహకారంతో దరఖాస్తుదారుల ఒరిజినల్ సర్టిఫికెట్లను, వారు సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసితులుగా ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం దరఖాస్తుల కేటాయింపు కోసం 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 6, 2026 వరకు అందే దరఖాస్తుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలను నవంబర్ 10, 2026లోగా సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా ముసాయిదాను నవంబర్ 25, 2026న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 25, 2026లోగా పరిష్కరించి, డిసెంబర్ 30, 2026న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 31 (జనం సాక్షి)
బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక నేరాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'×లో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించింది. 2026 అక్టోబర్ 26 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం యూనిట్‌కు చెందిన న్యాయాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012 ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సివిల్ జడ్జి శ్రీమతి కె. జ్యోతిర్మయి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. రజిని, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎ. ప్రవీణ్, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. నాగలక్ష్మి వివిధ పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస కూడా ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, లైంగిక వేధింపులను గుర్తించడం, వాటి నుంచి రక్షణ పొందేందుకు అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాల గురించి వివరించారు. ఎవరైనా అనుచితం గా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కూడా విద్యార్థులకు వివరించారు. శ్రీమతి పి. దేవి మనస మాట్లాడుతూ, బాలలపై నేరాలను నిరోధించడంలో చట్టాలపై అవగాహన కీలకమని, ప్రతి బాలుడు, బాలిక తమ హక్కులను తెలుసుకుని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల రక్షణకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి అవసరమైన న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' ద్వారా పాఠశాల స్థాయిలోనే బాలలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, బాలలపై నేరాల నివారణకు అవసరమైన చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

12వ వార్డ్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత

ఖమ్మం రూరల్, అక్టోబర్ 31(జనంసాక్షి):
ఏదులాపురం మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కేటాయించిన రూ.75 కోట్ల అభివృద్ధి పనుల్లో భాగంగా 12వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చేపట్టారు .ఎస్సీ, బీసీ కాలనీలో చేపట్టనున్న పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత శంకుస్థాపన చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, చొరవతో మున్సిపాలిటీకి మంజూరైన రూ.75 కోట్ల అభివృద్ధి పనుల్లో భాగంగా మున్సిపాలిటీ అభివృద్ధి చెందు తుందని అన్నారు.బుడంచర్ల కొండయ్య ఇంటి నుంచి యాళ్ల రామకృష్ణ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల తిరుపతిరావు, పెద్దగొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందుకూరి వెంకటనారాయణ, పొదిల వెంకటస్వామి, మెండే వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ మొర్రిమేకల సత్యనారాయణ, 5వ డివిజన్ కౌన్సిలర్ బానోత్ ప్రసాద్, 8వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు సంగాని వెంకటేష్,టెలికామ్ అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ రంజిత్ నాయక్, దగ్గుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మనుషులకే కాదు.. మూగజీవికీ అండగా నిలిచి..

కరెంటు షాక్‌తో చనిపోయిన గరుడ పక్షికి మంచి మనసుతో వీడ్కోలు పూలు, పసుపు కుంకుమలతో ఖననం చేసిన అన్నం శ్రీనివాసరావు

ఖమ్మం, (జనంసాక్షి) :
రోడ్ల పక్కన పడివుండే పిచ్చివాళ్లను, మానసిక దివ్యాంగులను చేరదీసి స్నానం చేయించి, కడుపునిండా అన్నం పెట్టి చూసుకోవడంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఎప్పుడూ ముందుంటారు. అయితే ఆయన సేవా గుణం కేవలం మనుషులకే కాదు, మూగజీవులకూ వర్తిస్తుందని మరోసారి చూపించారు. నగరంలోని బైపాస్ రోడ్డులో కరెంటు వైర్లు తగిలి ఓ గరుడ పక్షి కిందపడి చనిపోయింది. నేలపై పడి ఉన్న ఆ పక్షిని కొందరు తీసుకెళ్లేందుకు చూస్తుండగా, అటుగా వెళ్తున్న శ్రీనివాసరావు గమనించారు. వెంటనే వారిని ఆపి, నచ్చజెప్పి ఆ పక్షి మృతదేహాన్ని తన వెంట ఫౌండేషన్‌కు తీసుకెళ్లారు. చనిపోయిన పక్షిని గౌరవంగా పూలు, పసుపు, కుంకుమలతో అలంకరించారు. ఆ తర్వాత ఫౌండేషన్ ఆవరణలోని ఒక చెట్టు కింద గుంత తవ్వి పద్ధతి ప్రకారం ఖననం చేశారు. మనుషుల కష్టాలకే కాకుండా, ప్రాణం పోయిన ఒక పక్షికి కూడా ఇంతటి గౌరవం ఇచ్చి అంత్యక్రియలు చేసిన ఆయన మంచి మనసును స్థానికులు మెచ్చుకుంటున్నారు.

అసలైన హంతకులను తక్షణమే అరెస్టు చేయాలి

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 31 (జనంసాక్షి)

సామినేని రామారావు హత్య కేసులో అసలైన నిందితులను కాపాడేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా పోలీస్ అధికారి సునీల్ దత్ ప్రయత్నిస్తున్నారు అని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఈ ప్రయత్నాలను తక్షణమే ఆపి, కేసును నీరుగార్చకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బైపా రోడ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆయన మాట్లాడారు. సామినేని రామారావు హత్య అత్యంత దారుణమైన ఘటన అని, ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, కుట్రదారులు, ప్రత్యక్షంగా పాల్గొన్న వ్యక్తులను సమగ్ర దర్యాప్తు ద్వారా వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. అయితే, కేసు ప్రారంభం నుంచే రాజకీయ దురుద్దేశంతో కొందరిని తప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న జిల్లా పోలీస్ అధికారి మంత్రికి అనుకూలంగా వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థ ప్రతిష్టకు మచ్చ తెస్తున్నారని విమర్శించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి, హత్యకు పాల్పడిన అసలైన నిందితులతో పాటు హత్యకు కుట్ర పన్నిన వారిని కూడా గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు దర్యాప్తులో పారదర్శకత పాటించి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని, నేరస్థులు ఎంతటి రాజకీయ పలుకుబడి కలిగిన వారైనా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, మడిపల్లి గోపాల్ రావు, మీరా సాహెబ్, భుక్యా శ్రీనివాసు రావు, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య, బండారు రమేష్, నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, బత్తుల ఉపేంద్ర, కె దేవేందర్, వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చండ్రుగొండ, అక్టోబర్ 31 (జనంసాక్షి):
విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు అలవర్చుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వక్తలు సూచించారు. మేరా యువభారత్, కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో చండ్రుగొండ ఉన్నత పాఠశాలలో మై భారత్ వాలంటీర్ భూక్య రాంపండు ఆధ్వర్యంలో శనివారం నషా ముక్త్ యువ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చండ్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత విలువలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ రామస్వామి మాట్లాడుతూ గంజాయి, కొకెయిన్ వంటి మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలను వివరించారు. హెల్త్ సూపర్వైజర్ పూర్ణరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో కాలేయం, గుండె, మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాల రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డ్ : పోలీస్

అధికారులను సన్మానించినపోలీస్ కమిషనర్

ఖమ్మం టౌన్ అక్టోబర్ (31) జనంసాక్షి
ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డ్. పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు.శాలువాలతో.ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం వివిధ విభాగాల్లో బాధ్యత యుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలు అందించారనిపోలీస్ కమిషనర్ కొనియాడారు విధి.నిర్వహణ లో సహాయ సహకారం అందించిన కుటుంబ. సభ్యులను అభినందించారు పదవి విరమణ చేసిన. మీరు ఇకపై కుటుంబ సభ్యుల తో ఆనందంగా వారి జీవితం ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో. గడపాలని ఆకాంక్షించారు ఉద్యోగ విరమణ పొందిన వారు యం వి సత్యనారాయణ. ఎ సై. బి కృష్ణ ప్రసాదరావు ఎ సై. సి హెచ్. నాగేశ్వరరావు ఏ ఎస్సై . బి తిరుపతిరావు ఏ ఎస్సై. బి రాము.హో. గార్డ్. కార్యక్రమంలో డి సిపి రామానుజం ఏ ఆర్ ఎ సి పి నర్సయ్య ఆర్ ఐ లు. కామరాజు. సురేశ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి

బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే రేగా దిశానిర్దేశం

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదులో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్నందున అర్హులైన పట్టభద్రులను గుర్తించి ముందుగానే నమోదు చేయించాలని సూచించారు.బూర్గంపహాడ్ మండల పరిధిలో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంపై నిర్వహించిన విస్తృత సమావేశానికి రేగా కాంతారావుతో పాటు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దిండిగల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పరిసర ప్రాంతాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించాలని కోరారు. ఓటరు నమోదుకు అవసరమైన పత్రాలను సేకరించి, ఫారం–18తో జతచేసి సంబంధిత నమోదు కేంద్రాల్లో అందజేయాలని సూచించారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో గడువుకు ముందే నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, బిజ్జం వెంకట్రామిరెడ్డి, గొనెల నాని, మాజీ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30 గ్రామాల కలవేరినల రెండు జిల్లాలను కలిపిన రహదారి

తిరుమలాయపాలెం (జనం సాక్షి) :
తిరుమల పాలెం మండల పరిధిలోని పిండిప్రోల్ నుండి నైజాం ప్రభుత్వంలో పిండి పోల్లు మహబూబాబాద్ జిల్లాలోని జమ్మలపల్లి వరకు ఓ ఓ రహదారి కలదు పిండి దొరవారు నూకల రామచంద్ర రెడ్డి గడి నుండి జమ్మలపల్లి వారి ఘడియ వరకు ఆనాడు ఆధీనంలో ఉన్న వారి భూములు కనుక పిండి పూలు గడి నుండి జమల పెళ్లి ఘడియ వరకు ఉదయం ఇక్కడ పాలు తీసుకొని సాయంత్రం వాళ్ళ బయలుదేరి ఒక మనిషి ఇక్కడికి వచ్చేవారు అలాంటి రహదారి ఈ మధ్యకాలంలో ఆక్రమణ గురై ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు ఆ రహదారి 80 అడుగుల సుమారు రాదా అది మన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి లు ఆ ప్రాంత ప్రజలు చిలుకయ్యలపాడు సిరోలు కాంపల్లి వయా మహబూబాబాద్ జలపల్లి వరకు ఆనాడు కాలిబాట రోడ్డు కలదు శ్రీనివాస్ రెడ్డి గారు వచ్చాక పిండిపోల్లో చెలక్కాయలపాడు వరకు రహదారి నిర్మాణం మహబూబా జిల్లాకు ఖమ్మం జిల్లాకు రోడ్డు సౌకర్యం కలగడం వల్ల మున్నేరు అవతల ప్రాంతం ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్నది ఆ భూములకు పిండిపూలు భూములకు అనుసంధానంగా ఈ రహదారి నిర్మాణం వల్ల దూరం తగ్గి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు ఆ ప్రాంత ప్రజలకు ఆ భూములు ధరల విషయంలో చాలా లాభపడుతున్నారు ఆ ప్రాంత ప్రజలందరూ కూడా శ్రీనివాస్ రెడ్డి గారిని అంటే ప్రజల మనిషిగా గుర్తిస్తూ వారు చేసిన సహాయానికి మహబూబాబాద్ ప్రజలు మండల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు ప్రజల అవసరాలను గుర్తించి రోడ్ల నిర్మాణాలు జరగాలని కోరుకుంటున్నారు గతంలో భక్త రామదాసు ప్రాజెక్టు నీరు కొన్నిసార్లకు సక్రమంగా సప్లై జరగటం లేదు కొన్ని కాలవలు లేకపోవడం కొన్ని పైపై నుంచి ఎక్కడో ఎక్కడో జరుగుతుంది నాటి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదర్శ గ్రామం కేశవపురానికి చెరువుకి కాలమే లేదు వారి దత్తత గ్రామం అది ఇప్పటికైనా మంత్రిగారు భక్త రామదాసు కాలవనీయిలది చర్లకు సక్రమమైన మార్గాలని కల్పించాలని ఎదలచెరువు దగ్గరలోని బిస్లాని పెళ్లి తండ చలోకి నీటి వెళ్లటానికి మార్గమే లేదు మీ పరిశీలించాలి కోరుకుంటున్నారు రాబోయే కాలంలో ప్రజల హృదయంలో నిలిచే నాయకుడిగా శ్రీనివాస్

రెడ్డి గారు ఉంటారని కోరుకుంటున్నారు

నల్ల బ్యాడ్జీలతో తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

పెనుబల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి)

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పెనుబల్లి మండలం టేకులపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. పాఠశాల విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రధాన డిమాండ్లు:

ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) వర్తింపజేయాలి.
ప్రభుత్వ ఖజానా నుంచి 010 పద్దు ద్వారానే వేతనాలు చెల్లించాలి.
పీజీటీలకు జూనియర్ లెక్చరర్ (జేఎల్) సమాన పే స్కేలును అమలు చేయాలి.
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.
సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే మంజూరు చేయాలి.
ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర దీర్ఘకాలిక సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలి.

భద్రాచలంలో ఇద్దరు అదృశ్యం..

ఆచూకీ కోసం పోలీసుల గాలింపు..

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)

భద్రాచలం పట్టణంలో వేర్వేరు ఘటనల్లో ఇంటర్ విద్యార్థి, వివాహిత మహిళ అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులపై దర్యాప్తు చేపట్టారు. పోలవరం జిల్లా యటపాక మండలం గుండివారిగూడెంకు చెందిన బానోత్ రామ్‌చరణ్ (16) విజయవాడలోని ఓ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 29న తల్లితో కలిసి భద్రాచలం పాత మార్కెట్‌కు వచ్చిన అతడు, అనంతరం విజయవాడకు వెళ్లినప్పటికీ కళాశాలకు చేరుకోలేదు. కుమారుడి ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి బానోత్ సోమ్లా శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో ఘటనలో చర్ల మండలం సత్యనారాయణపురానికి చెందిన కుప్పా మహాలక్ష్మి (26) ఈ నెల 30న భద్రాచలంలోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో అదృశ్యమైంది. తలనొప్పిగా ఉందని చెప్పి మాత్రలు కొనుగోలు చేసేందుకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. ఎరుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించిన ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బెండాలపాడులో

జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం

చంద్రుగొండ, అక్టోబర్ 31 (జనంసాక్షి):

క్షయ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకొని, సకాలంలో చికిత్స పొందాలని వైద్యులు సూచించారు. శనివారం బెండాలపాడు గ్రామ పంచాయతీలో కార్యదర్శి రోహిత్ అధ్యక్షతన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి అవసరమైన చికిత్స అందిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, అరుణ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అసలు దోషులను కాపాడేందుకే కొత్త నాటకాలు

మధిర, అక్టోబర్ 31 (జనంసాక్షి):

సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు గారి హత్యకు సంబంధించి తప్పించేందుకే బట్టి విక్రమార్క ప్రోత్బలంతో జిల్లా సీపీ సునీల్ దత్ కొత్త నాటకానికి తెర తీశారని సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు ఆరోపించారు. శనివారం మధిరలో సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ సాధారణ వ్యక్తులను అరెస్టు చేయడానికి కేసు పరిశోధించడానికి ఆధారాన్ని సేకరించడానికి మీకు సంవత్సరం కాలం పట్టిందాఅని ప్రశ్నించారు. ఆర్థిక లావాదేవీలు కారణంగా కనిపిస్తున్నాయని ప్రాథమికంగా ప్రకటన చేశారు హంతకులకు సామినేని రామారావు గారికి ఉన్న ఆర్థిక లావాదేవీలు ఏంటో ఇప్పటికే బయట పెట్టవచ్చు కదా? ఎమ్మెల్సీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సామినేని రామారావు గారి హత్య జరిగి

సంవత్సరకాలం పూర్తవుతున్న సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం పోలీసుల అసమర్ధతను బట్టి హత్య రాజకీయాలను ప్రజలకు తెలియజేయడం కార్యక్రమంలో నిర్ణయించుకోవడం జరిగిందని అందుకోసం హత్యకు సంబంధం లేని వ్యక్తులను ముందుకు తీసుకువచ్చి అసలు నేరస్తులను కాపాడవచ్చు అని ఈ కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు. హత్య రాజకీయాలను మధిర నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ ఆమోదించరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పడకండి మురళి మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర రావు ఒట్ల శంకర్రావు పుచ్చకాయల కిషోర్ పెంటి వెంకటరావు పద్రానపు మధు బాజినేని వెంకట నరసయ్య కాలసాని కృష్ణ షేక్ సైదులు అంగడాల అమరయ్య ఎస్కే రహీం అల్లూరి నాగేశ్వరరావు నాయుడు శ్రీరాములు ఇతర నాయకులు పాల్గొన్నారు.

మల్లాది భద్రయ్య మృతి బాధాకరం

ఖమ్మం రూరల్, అక్టోబర్ 31(జనంసాక్షి)

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన మల్లాది భద్రయ్య మృతి బాధాకరమని మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. శనివారం భద్రయ్య మృతి విషయం తెలుసుకున్న ఆమె ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత

సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, భద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ బానోత్ నాగేంద్ర ప్రసాద్, టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ రంజిత్ నాయక్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

సీతారామ కాల్వకు ఒక్క గేటు పెడితే.. పది గ్రామాలకు తాగు, సాగునీరు

- 16 రోజులుగా వస్తున్నా నిండని తెట్టెలపాడు చెరువు
- ఏలువారిగూడెం నుంచి నీళ్లు వస్తున్నా అందని ఫలితం
- లస్కర్ల పర్యవేక్షణ లోపంపై గ్రామస్తుల ఆగ్రహం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెట్టెలపాడు, పాపాయిగూడెం రైతుల వేడుకోలు

తిరుమలాయపాలెం (జనంసాక్షి):

మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్టు కాల్వ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతోంది. కాల్వకు కేవలం ఒకే ఒక్క గేటు (రెగ్యులేటర్) ఏర్పాటు చేస్తే చాలు.. వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం కావడమే కాక, పది గ్రామాలకు శాశ్వతంగా తాగునీటి ఎద్దడి తీరుతుందని తెట్టెలపాడు, పాపాయిగూడెం గ్రామాల రైతాంగం, ప్రజలు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

16 రోజులుగా వృథాగా పోతున్న నీరు ఎగువన ఉన్న ఏలువారిగూడెం వైపు నుంచి గత 16 రోజులుగా కాల్వ ద్వారా నిరంతరం నీళ్లు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సరైన ప్రణాళిక లేకపోవడంతో తెట్టెలపాడు చెరువులోకి చుక్క నీరు చేరడం లేదు. తెట్టెలపాడు రోడ్డు పక్కన ఉన్న సీతారామ కాల్వకు కేవలం ఒక్క గేటును అమర్చితే, రోడ్డు నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రధాన చెరువు కేవలం నాలుగు రోజుల్లోనే నిండుకుండలా మారుతుందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఎత్తైన ప్రదేశంలో ఉన్న ఈ చెరువు నిండితే భూగర్భ జలాలు భారీగా పెరిగి చుట్టుపక్కల ప్రాంతాలకు ఎంతో మేలు జరుగుతుంది.

ఒక్క గేటుతో 10 గ్రామాలకు జలకళ తెట్టెలపాడు చెరువు ఎగువ భాగంలో ఉండటం వల్ల ఇది నిండితే దిగువన ఉన్న పాపాయిగూడెం, పిండిప్రోలు, ఎద్దుల చెరువు, కొక్కిరేణి తదితర పది గ్రామాల పరిధిలో తాగునీటి కొరత అనేదే ఉండదు. అలాగే సుబ్లేడు చెరువును నింపితే బీరోలు, మేడిదపల్లి గ్రామాలకు, చంద్రుతండా చెరువును నింపితే పాతర్లపాడు వరకు భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీఛార్జ్ అవుతాయి. గ్రామాల్లోని అనుభవజ్ఞులైన పెద్దలతో మాట్లాడి కీలకమైన చెరువులను గుర్తించి నీటిని మళ్లిస్తే రాబోయే వేసవి కాలంలో ఈ ప్రాంతంలో చుక్క నీటికి కూడా తిప్పలు ఉండవని ప్రజలు పేర్కొంటున్నారు.

పర్యవేక్షణ కరవైన లస్కర్లు పాలేరు నుంచి నీళ్లు విడుదల చేస్తున్నామని అధికారులు చెబుతున్నా, ఏ చెరువు నిండింది? ఏ చెరువుకు నీరందుతోంది? అన్న సోయి క్షేత్రస్థాయిలో లస్కర్లకు లేకుండా పోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి పంపిణీపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడం వల్లే నీరు వృథాగా పోతోందని

ఆరోపించారు. మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలి క్షేత్రస్థాయి వాస్తవాలను గుర్తించి, వెంటనే ప్రత్యేక అధికారులను పంపి క్షేత్ర పరిశీలన చేయించాలని తెట్టెలపాడు, పాపాయిగూడెం ప్రజలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెట్టెలపాడు క్రాస్ రోడ్డు దిగువన ఉన్న కాలువ వద్ద తక్షణమే గేటు ఏర్పాటు చేయించి, చెరువులను పూర్తిస్థాయిలో నింపి రాబోయే వేసవిలో ఈ ప్రాంతాన్ని నీటి ఎద్దడి బారిన పడకుండా కాపాడాలని కోరారు.

చిన్నారుల ఉల్లాస యాత్ర

ఖమ్మం, (జనంసాక్షి):
పుస్తకాల్లోని పాఠాలతో పాటు సమాజంపై అవగాహన కల్పించినప్పుడే చిన్నారుల్లో పరిశీలనా శక్తి, ధైర్యం పెంపొందుతాయని రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కరస్పాండెంట్ నీలిమ అన్నారు. నగరంలోని శ్రీనివాసనగర్ శాఖ రెజొనెన్స్ పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక క్షేత్రస్థాయి పర్యటన (ఫీల్డ్ ట్రిప్) నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను నగరంలోని కొత్త బస్టాండు, కూరగాయల మార్కెట్, తపాలా కార్యాలయం, పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లారు. ఆయా ప్రాంతాల పనితీరును ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ.. తరగతి గది దాటి బయటి ప్రపంచాన్ని చూడటం వల్ల పిల్లల మేధస్సు వికసిస్తుందన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే వ్యవస్థల ప్రాధాన్యాన్ని చిన్నతనం నుంచే అలవర్చాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. చిన్నారుల కేరింతలు, సందడి నడుమ సాగిన ఈ పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపెంట లో రిసర్వే ని పరిశీలించిన డిఐఓఎస్ నాగభూషణం

రీసర్వే తొరగా చేయాలి

పెనుబల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి)
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే వేగవంతం చేయాలని డ్యూపిటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే నాగభూషణం సూచించారు. మండలపరిది లో తాళ్లపెంట లో జరుగుతున్న రిసర్వే ని ఆయన శనివారం పరిశీలించారు.సర్వే జరుగు తీరును ఆయన ఆడిగితెలుసుకొన్నారు.భూ సమస్యలు పరిష్కారం కొరకు ప్రభుత్వం ఈ సర్వే చేపట్టడం జరిగిదని రైతులు సర్వే కి సహకారాన్ని అందించి ఈ అవకాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్వే తొరగా పూర్తి అయితే ప్రభుత్వం భూ ఆధారకార్డు లు అందించేందుకు సిద్ధం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల సర్వే యర్ ఈశ్వరి, జి పి ఓ సత్యవాణి,సిబ్బంది ప్రవీణ్, స్వప్న, వీరబాబుతదితరులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి పై సిపిఎం చేస్తున్న ఆరోపణలు అర్థరహితం

మధిర, అక్టోబర్ 31 (జనంసాక్షి):
సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు హత్య కేసు వ్యవహారంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై సిపిఎం నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ.. సీపీఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు మృతి అత్యంత బాధాకరమైన ఘటన అని, వారి కుటుంబానికి న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే నిందితులను గుర్తించి పట్టుకున్నారని, చట్టపరమైన ప్రక్రియలో భాగంగా వారిని కోర్టుకు అప్పగించనున్నారని తెలిపారు. పోలీసుల విచారణ, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో సీపీఎం పార్టీ నాయకులు సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు నిందితులను పట్టుకుని చట్టం ముందు నిలబెట్టే ప్రయత్నం చేస్తున్న సమయంలో, విచారణ పూర్తికాకముందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై ఆరోపణలు చేయడం, ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకవైపు నిందితులను పోలీసులు పట్టుకున్నారని చెబుతూనే, మరోవైపు సీపీఎం పార్టీ పదేపదే రాజకీయ

ఆరోపణలు చేయడం బాధ్యతాయుతమైన విధానం కాదన్నారు.
సీపీఎం నాయకులు జిల్లా ఎస్పీ సునీల్ దత్ వంటి పోలీసు అధికారులపై ఆరోపణలు చేయడం కూడా సరికాదన్నారు. పోలీసులు తమ విధులను చట్టపరంగా నిర్వహిస్తున్నప్పుడు వారికి విచారణ పూర్తి చేసే అవకాశం ఇవ్వాలని సూచించారు.
ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సీపీఎం పార్టీ నాయకులు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనం చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. సామినేని రామారావు మృతిని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని, సీపీఎం పార్టీ నాయకులు వాస్తవాలను గౌరవించాలని కోరారు.
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాలుగు దశాబ్దాలుగా మధిర నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్న నాయకులని, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయనపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదన్నారు. సామినేని రామారావు మృతి కేసులో నిజానిజాలు న్యాయస్థానం ముందు తేలాలని, పోలీసులు పట్టుకున్న నిందితులకు చట్టప్రకారం శిక్ష పడాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని అన్నారు. సీపీఎం పార్టీ దిష్టిబొమ్మలు దహనం చేయడం, రాజకీయ ఆరోపణలు చేయడం వల్ల న్యాయం జరగదని, చట్టంపై నమ్మకం ఉంచి పోలీసుల విచారణకు, న్యాయ ప్రక్రియకు సహకరించాలని పారుపల్లి విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, రంగా శీను, కోట డేవిడ్, ఈది అనిల్, లక్ష్మారెడ్డి, బిట్రా ఉద్దండయ్య, ముప్వా వెంకయ్య బాబు, తన్నీరు రామకృష్ణ, చిలివేరు బుచ్చిరామయ్య, జాకీర్ హుస్సేన్, గుండా వీరారెడ్డి, లింగంపల్లి అప్పారావు, గద్దల నాని, దూదేకుల జానీ, దోర్నాల రవి, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఖంభంపాటి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు!

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 31 (జనంసాక్షి)

అపెక్స్ హాస్పిటల్ చైర్మన్ ఖంభంపాటి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి రోగులు, ఇతరులకు అన్నదానం చేశారు. అనంతరం కిషోర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు, యువత భాగస్వామ్యం తో వేడుకలు సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అపెక్స్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

అసలైన హంతకులను తక్షణమే అరెస్టు చేయాలి

- **సామినేని రామారావు హత్య కేసును నీరుగార్చే ప్రయత్నాలను ఆపాలి**
- **సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

ఖమ్మం, (జనంసాక్షి) :
సామినేని రామారావు హత్య కేసులో అసలైన నిందితులను కాపాడేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా పోలీస్ అధికారి సునీల్ దత్ ప్రయత్నిస్తున్నారు అని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఈ ప్రయత్నాలను తక్షణమే ఆపి, కేసును నీరుగార్చకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆయన మాట్లాడారు. సామినేని రామారావు హత్య అత్యంత దారుణమైన ఘటన అని, ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, కుట్రదారులు, ప్రత్యక్షంగా పాల్గొన్న వ్యక్తులను సమగ్ర దర్యాప్తు ద్వారా వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. అయితే, కేసు ప్రారంభం నుంచే రాజకీయ దురుద్దేశంతో కొందరిని తప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న జిల్లా పోలీస్ అధికారి మంత్రికి అనుకూలంగా వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠకు మచ్చ తెస్తున్నారని విమర్శించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి, హత్యకు పాల్పడిన అసలైన నిందితులతో పాటు హత్యకు కుట్ర పన్నిన వారిని కూడా గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు దర్యాప్తులో పారదర్శకత పాటించి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని, నేరస్థులు ఎంతటి రాజకీయ పలుకుబడి కలిగిన వారైనా చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు. ఈ

కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, మడిపల్లి గోపాల్ రావు, షేక్ మీరా సాహెబ్, భుక్యా శ్రీనివాసు రావు, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య, బండారు రమేష్, షేక్ నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, బత్తుల ఉపేంద్ర, కె దేవేందర్, వజేనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థులు

బోనకల్ ,అక్టోబర్ 31 (జనంసాక్షి):
ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టెన్నికాయిట్ ఎంపిక పోటీల్లో మహాత్మా జ్యోతిబాపూలే బోనకల్ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతున్న ఎం. సంతోష్, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న ఎన్. సుదీప్ తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు నవంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సీఓ సి. హెచ్. రాంబాబు, డీసీఓ, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మా, వ్యాయామ ఉపాధ్యాయులు పి. వెంకట్రావు, పి. వెంకటేశ్వర్లు మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల నివారణపై విద్యార్థినులకు అవగాహన : కె. అనిత మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి

దేవరకొండ, అక్టోబర్ 31 (జనంసాక్షి): బాలల హక్కులను కాపాడటంతో పాటు, వారికి ఎలాంటి అన్యాయం జరిగినా చట్టపరమైన రక్షణ పొందే విధానాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్ పర్సన్ కె. అనిత సూచించారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్యపరమైన సమస్యలు, పోక్సో చట్టం ద్వారా బాలలకు కల్పిస్తున్న రక్షణ వంటి అంశాలను వివరించారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు, ఇతర నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. ఉమామహేశ్వర్, సెక్రటరీ వనం జగదీశ్వర్,సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు,నిమ్మి కంటి గౌరీ శంకర్,జి ఇంద్ర వరప్రసాద్, న్యాయవాదులు రామస్వామి శ్రీకాంత్, ఎస్ఐ సకాలమ్మ, ప్రిన్సిపాల్ తుమ్మ ఆనంద్ కిరీటి రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు అందచేత

రామన్నపేట, అక్టోబర్ 31 (జనంసాక్షి): గ్రామీణ ప్రాంతం ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ (హెచ్ వై ఎ) ఎక్స్ వి ఐ లోని క్వాలిటీ వారి ఆధ్వర్యంలో పాఠశాలకు రెండు కంప్యూటర్ లు అందచేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గర్దాస్ విక్రమ్, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతి కార్యదర్శి వి. నరేందర్, సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు,మాజీ ఉపసర్పంచ్ గర్దాస్ వెంకటేష్, మెకల నరేందర్, గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యం తప్పుదారి పట్టొద్దు

-సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్

హుజూర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి): తెలియని విషయాన్ని తెలుసుకుని తద్వారా చైతన్యం పొందడం శుభపరిణామమే అయినప్పటికీ దానిని చెడు మార్గానికి ఉపయోగించి నేరస్తుడిగా మారడం క్షమించరాని నేరమని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ విద్యార్థులకు వివరించారు. శనివారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అత్యవసర ఆవ్నెన్ నెంబర్ 112 బహుళ ప్రయోజన కారి అని, ఏ శాఖకు సంబంధించిన అత్యవసర సేవ అవసరమైనా కూడా ఒక్క 112 నెంబర్ కు ఫోను చేసినట్లయితే ఏ శాఖకు సంబంధించిన అత్యవసర సహాయమైనా వెంటనే పొందవచ్చునన్నారు. కేవలం బాలికలనే కాకుండా బాలురను కూడా లైంగికంగా వేదించినట్లయితే అది పోక్సో చట్టం ప్రకారం తీవ్రమైన నేరమే కాకుండా శిక్షార్హమని న్యాయమూర్తి పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలకు పాల్పడిన వారు చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదని న్యాయమూర్తి హెచ్చరించారు. కొంతమంది మైనర్ బాలికలను ప్రలోభాలకు గురిచేసి వారిని వివాహం చేసుకొని తదుపరి వారిని ఆ ఇంటి బానిసగా మార్చడం అత్యంత హేయమైన, శిక్షార్హమైన నేరంగా న్యాయమూర్తి వివరించారు. చట్టం ముందు మానవీయ కోణం పనిచేయదని చట్టం ఎవరికైనా ఒకటేనని చట్టం ఎవరికీ చుట్టం కాదని న్యాయమూర్తి తెలిపారు. కొన్ని సందర్భాలలో స్వయంగా తమ తల్లిదండ్రుల, సంరక్షకుల పై సైతం ఫిర్యాదు చేయవలసి వస్తుందనీ అటువంటి విపత్కర పరిస్థితులను బాల బాలికలు ధైర్యంగా ఎదుర్కొని నిర్భయంగా పోక్సో చట్ట ప్రకారం ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కొరకు కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదిగి అత్యున్నత పౌరులుగా తయారు కావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, హుజూర్ నగర్ ఎస్సై చలికంటి నరేష్, సర్పంచ్ ఎరగని రాధా నాగరాజు, భూక్య నాగేశ్వరరావు, చనగాని మహేష్, బానోత్ శంకర్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, న్యాయశాఖ సిబ్బంది నాగరాజు, జానయ్య, పోలీస్ సిబ్బంది ఎర్రమళ్ళ ప్రవీణ్, నరేష్, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి మాజీసర్పంచ్ ఎల్లమ్మ మృతి పట్ల మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సంతాపం

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల, గాదరి

కనగల్లు, అక్టోబర్ 31 (జనం సాక్షి) బిఆర్ఎస్ జిల్లా నాయకులు గోన రవీందర్రావు మాతృమూర్తి తుర్కపల్లి (యం గౌరారం) మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మరణ వార్తను నాయకులు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కి సమాచారం అందించగా ఆయన శనివారం స్వగ్రామం గౌరారం చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తుర్కపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని ఆమె ఆశయాలను ముందుకు తీసుకొని పోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ కరీం పాషా, మునిసిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సర్పంచ్ ఊరే లింగయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని యాదయ్య గౌడ్, జి యడవల్లి సొసైటీ చైర్మన్ దోటి శ్రీనివాస్, కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగలవంచ శేఖర్ రావు, ఎం గౌరారం ఉపసర్పంచ్ బీరెల్లి నాగరాజు, శంకర్రావు, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఊరేసి శ్రీనివాస్, బోయపల్లి జానయ్య గౌడ్, రాయలగిరి, భార్గవ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఓటర్ల జాబితా అక్రమాలపై కాంగ్రెస్ చలో ఢిల్లీ కాంగ్రెస్ నాయకులు హాజరు

మాడుగులపల్లి,అక్టోబర్ 31(జనంసాక్షి): ఓటర్ల జాబితా అక్రమాలకు నిరసనగా రాహుల్ గాంధీ, ఇండియా కూటమి పిలుపునిచ్చిన చలో ఢిల్లీ మహా ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి చేరుకున్నారు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిరుమర్రి కృష్ణయ్య తదితరులు వెళ్లారు ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అక్రమాలకు నిరసనగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కు పవిత్రతను కాపాడటమే ఈ ఉద్యమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

జాతీయ సమైక్యతకు సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం

ఉక్కు మనిషి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ, కమిషనర్ రామదుర్గా రెడ్డి

దేవరకొండ, అక్టోబర్ 31 (జనం సాక్షి): భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ,కమిషనర్ రామదుర్గా రెడ్డి అన్నారు. భారత తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పటేల్, దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి భారతదేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని కొని యాడారు. ఆయన ధైర్యసాహసాలు, దూరదృష్టి, దేశ సమైక్యత కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా దివాస్ వేడుకలకు జప్తివీరప్పగూడెం సర్పంచ్ వెంకటయ్య ఎంపిక

మిర్యాలగూడ (జనంసాక్షి): మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం సర్పంచ్ అందుగుల వెంకటయ్య ఈ నెల 31న గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రీయ ఏక్తా దివాస్?2026 వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఎంపికయ్యారు. 'ఏక్ భారత్?శ్రేష్ఠ భారత్' లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి వెంకటయ్యను ప్రత్యేక ఆహ్వానితుడిగా ఎంపిక చేసినట్లు మోడల్ అధికారి అక్బర్ అలీ తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎంపికలో ఆయనకు అవకాశం లభించినట్లు పేర్కొన్నారు.

కన్నీటి కష్టాల్లో కలం యోధుడు!

ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాటం..
కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూపు..
ఆపరేషన్‌కు రూ.20 లక్షలు అవసరం..
దాతల సాయం కోసం వేడుకోలు...

కోదాడ,(జనం సాక్షి): నిత్యం ప్రజా సమస్యలపై కలం కదిపే ఓ జర్నలిస్ట్ నేడు తన ప్రాణాలను కాపాడుకు నేందుకు దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాల్సిన వ్యక్తి.. ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఆవుల మల్లి కార్జునరావు దీనస్థితి పలువురిని కలచి వేస్తోంది. మధ్యతరగతి కుటుంబానికి చెం దిన మల్లికార్జునరావు జర్నలిస్టుగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ వ్యాధి బారిన పడటంతో ఆయన జీవితం ఒక్క సారిగా తలకిందులైంది. కిడ్నీ ఫెయిల్యూర్ తో ఆరోగ్యం క్షీణించడంతోపాటు అదే సమయంలో గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కిడ్నీ మార్పిడి కోసం జీవన్‌దాన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ గుండె సంబంధిత సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ సాధ్యం కాలేదు.

ఒక ఆపరేషన్ పూర్తయింది.. మరో పరీక్ష ఎదురైంది!

గుండె సమస్యకు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా సుమారు రూ.3 లక్షలు ఖర్చయ్యాయి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గుండె ఆపరేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు ఇప్పుడు కిడ్నీ మార్పిడి రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి ఇంతటి భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం భారంగా మారింది.

నాన్న కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు..

మల్లికార్జునరావు తల్లి, భార్య, ఇద్దరు చిన్నా రులు ఆయనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలవాల్సిన ఆయన అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఓవైపు ఆరోగ్య సమస్యలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. ఇంకోవైపు తనపై ఆధారపడిన కుటుంబ భవిష్యత్తు ఆయనను కలవరపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాతలు, దయార్ద్ర హృదయులు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని మల్లికార్జునరావు వేడుకుంటున్నారు. దాతలు తమకు తోచిన సహాయాన్ని గూగుల్ పే నంబర్ 9010201870కు లేదా ఎస్‌బీఐ కోదాడ మెయిన్ బ్రాంచ్ ఖాతా నంబర్ 20070785532, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఎస్ఐఎఐ0006315 ద్వారా పంపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

నిండు ప్రాణానికి అండగా ఉందాం..

ఒక్కొక్కరి చిన్న సహాయం సైతం ఓ నిండు ప్రాణానికి అండగా నిలవగలదు. మల్లి కార్జునరావుకు అండగా నిలిచి ఆయన తిరిగి ఆరోగ్యంగా కుటుంబంతో కలిసి జీవించేలా చేయూతనివ్వాలని మానవతావాదులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి. మీ సాయం ఆయన కుటుంబానికి కొండంత ధైర్యం.. ఆయన జీవితానికి కొత్త ఆశ!

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిట్యాల మండల ప్రతినిధులు

గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద నిర్వహించిన పరేడ్-2026కు హాజరు

చిట్యాల, అక్టోబర్ 31 (జనంసాక్షి): సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, నల్గొండ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వివిధ రంగాల్లో సేవలందించిన ప్రతినిధులను ఈ వేడుకలకు ఆహ్వానించడం ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. నర్మదా నది తీరంలోని సాధు బెట్ దీవిలో నిర్వహించిన ఐక్యతా దినోత్సవ పరేడ్?2026లో పాల్గొనడం మధురానుభూతిని కలిగించిందని పేర్కొన్నారు.

మున్సిపాలిటీలో ఘనంగా కౌన్సిలర్ జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి): హుజూర్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో 14వ వార్డు కౌన్సిలర్, డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి కవితబాబురావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు పులిచింతల వెంకటరెడ్డి, అట్లూరి మంజులమ్మ, దొంతిరెడ్డి పద్మమ్మ, జక్కుల మల్లయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, కోళ్ల నాగేశ్వరరావు, చెన్నగాని సైదులు, నందిగామ శ్రీనివాస్, మోదాల సైదులు, ఎల్ల విజయ్, కోడి ఉపేందర్, నల్లగొండ సుజాత, చిట్టిపోతుల రమేష్, అమరారపు ప్రవీణ్, చిన్నపంగు ప్రవీణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తనపై చూపిన అభిమానానికి ప్రతి ఒక్కరికీ కవిత బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

బూరుగడ్డ ఆలయంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి) : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్, ధర్మకర్తలు, గ్రామ సర్పంచ్, ఆలయ అర్చకులు న్యాయమూర్తికి స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, గ్రామ సర్పంచ్ యరగాని రాధానాగరాజు, ఆలయ ధర్మకర్తలు యరగాని సతీష్ గౌడ్, ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అర్ధంకి సంధ్య నాగేశ్వరావు. పిట్టల గురవయ్య. కాస్తల శంకర్. ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, హుజూర్ నగర్ ఎస్ ఐ చలికంటి నరేష్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, శంకర్ నాయక్, చనగాని మహేష్, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్. ఉపేందర్. మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, న్యాయశాఖ సిబ్బంది నాగరాజు, జానయ్య, పోలీస్ శాఖ సిబ్బంది ఎర్రమళ్ళ ప్రవీణ్, నరేష్, పారా లీగల్ వాలంటీర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో మెరుగైన ఆదాయం

బీర సాగు చేసి రూ.2.40 లక్షల లాభం సాధించిన యువ రైతు భాస్కర్

తుంగతుర్తి అక్టోబర్ 31 (జనంసాక్షి) ఒకే ఒక్క మార్పుఆ రైతు ఆలోచనలతో జీవితాన్ని మార్చేసింది, సరైన పద్ధతుల్లో కూరగాయల సాగు చేపట్టి ఆ రైతు తక్కువ భూమిలోనే బీర సాగుతో లక్షల ఆదాయం పొందుతూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలిచాడు, ప్రభుత్వ అందిస్తున్న డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ సీట్స్, ఉద్యానవన శాఖ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చని నిరూపించాడు, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండాకు చెందిన గుగులోతు భాస్కర్ తనకున్న 1.50 ఎకరాల్లో బీర పంట సాగు చేస్తూ లాభాలు సాధిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు, ఒకపక్క ఎలినేని ప్రభావంతో నీటి ఎద్దడి వాతావరణ మార్పులు, ఇవేమీ ఆ రైతును వెనక్కు తగ్గించలేకపోయాయి, సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆలోచించి బీర సాగుతో మంచి లాభాలు అందిస్తున్నాడు, ఉద్యానవన శాఖ అధికారుల సూచనలతో రైతు.. డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ విధానాలతో ఆదర్శ సాగు చేస్తూ ముందుకు పోతున్నాడు,. ఆధునిక సాగు పద్ధతులను అందిపుచ్చుకుని తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు,

నీటి వృథాను అరికట్టేందుకు డ్రిప్ ఇరిగేషన్, నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్, తీగల పెరుగుదలకు ట్రెల్లిస్ విధానాన్ని అమలు చేస్తున్నాడు. ఈ పద్ధతులతో తక్కువ నీటితోనే పంటను సమర్థంగా సాగు చేస్తున్నాడు. కలుపు సమస్య తగ్గడంతో పాటు పంట నిర్వహణ, కాయల కోత కూడా సులువుగా మారింది.

20 టన్నుల దిగుబడి..

ఆధునిక పద్ధతులలో సాగు చేసిన భాస్కర్ ఇప్పటివరకు 20 టన్నుల బీర దిగుబడి సాధించాడు. పంట విక్రయాల ద్వారా రూ.4 లక్షల ఆదాయం పొందగా, సాగుకు రూ.1.60 లక్షలు ఖర్చయ్యాయి. అన్ని ఖర్చులు పోను ఇప్పటివరకు రూ.2.40 లక్షల నికర లాభం వచ్చినట్లు తెలిపాడు. పంట దిగుబడి, మార్కెట్ పరిస్థితులను బట్టి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

సొంత వాహనంలో మార్కెట్‌కు..

పంట సాగుతోనే సరిపెట్టుకోకుండా మార్కెటింగ్‌లోనూ భాస్కర్ ప్రత్యేకత చాటుతున్నాడు. బీర కాయలను తన సొంత వాహనంలో వరంగల్ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తున్నాడు. దీంతో మధ్యవర్తులపై ఆధారపడకుండా పంటకు తగిన ధర పొందడంతో పాటు రవాణా ఖర్చులను కూడా తగ్గించుకుంటున్నాడు.

కూరగాయల సాగుతో నిత్యం ఆదాయం..

వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా తరచూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని భాస్కర్ చెబుతున్నాడు. డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ పద్ధతులను పాటిస్తే నీటి కొరత ఉన్న పరిస్థితుల్లోనూ మంచి ఫలితాలు సాధించవచ్చని అంటున్నాడు. పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని సూచిస్తున్నాడు.

ఉద్యాన శాఖ సూచన:

నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూర్యాపేట జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు సేద్యం, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులతో సాగు ఖర్చులు తగ్గించుకుని, స్థిరమైన ఆదాయం పొందవచ్చని చెబుతున్నారు.

గిరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, యూనిఫామ్‌ల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి

- నవంబర్ 10లోగా అన్ని పెండింగ్ పనులు పూర్తి చేయాలి.
- నిర్లక్ష్యం వహించే హెచ్‌ఎంలు, వార్డెన్లపై కఠిన చర్యలు.
- ఐటీడీఏ పీవో బి.రాహుల్..

భద్రాచలం అక్టోబర్ 31 (జనంసాక్షి)
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఉపకార వేతనాల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశించారు. విద్యార్థులకు నాలుగు జతల యూనిఫామ్‌లు అందించడంతోపాటు పాఠశాలలకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను పెండింగ్ లేకుండా నవంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే హెచ్‌ఎంలు, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏటీడీవోలు, హెచ్‌ఎంలు, వార్డెన్లతో ఆయన దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఏ అంశమూ పెండింగ్‌లో ఉండకూడదని అధికారులకు సూచించారు. పాఠశాలల బిల్లులు, సౌందర్య సంరక్షణ, ఆహార చార్జీల బిల్లులను అక్టోబర్ వరకు క్లియర్ చేయాలని, ఏవైనా పెండింగ్‌లో ఉంటే నవంబర్ 4వ తేదీలోగా చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందాల్సిన సౌందర్య సంరక్షణ చార్జీలు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చూడాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు లేని విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి ఖాతాలు తెరిపించాలని, ఈ ప్రక్రియను నవంబర్ 8వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి నాలుగు జతల యూనిఫామ్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని, కుట్టించడంలో జాప్యం జరగకుండా సంబంధిత హెచ్‌ఎంలు, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫామ్‌లు అందించిన అనంతరం ఫొటోలను ఏటీడీవోలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులతో గిరిజన విద్యార్థుల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. విద్యార్థుల బ్యాంకు ఖాతాల వివరాలను ఈపాస్ వ్యవస్థలో నమోదు చేయాలని, కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అవసరమైతే సంబంధిత తహసీల్దార్లకు సర్క్యులర్ జారీ చేస్తానన్నారు. విద్యార్థులకు ఉద్దీపకం వర్క్‌బుక్-3ను సక్రమంగా నిర్వహించడంతోపాటు వారధి పుస్తకంలోని పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలను ప్రతిరోజూ రెండు పీరియడ్లలో బోధించాలని ఆదేశించారు. డీడీ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఏటీడీవోలు ఈ అంశాలపై నిరంతరం పర్యవేక్షణ జరిపి, విద్యార్థులకు బోధన జరుగుతున్న తీరుపై అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. పాఠశాలలకు సరఫరా చేసే

నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత లేని సరుకులను వెంటనే వెనక్కి పంపించాలని అన్నారు. జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాలను నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యాసరచన, క్విజ్, మహనీయుల జీవిత చరిత్రలపై కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఫొటోలను పంపించాలని తెలిపారు. నవంబర్ 10వ తేదీలోగా అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని, సమస్యలు ఎదురైతే వెంటనే డీడీ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఏటీడీవోల దృష్టికి తీసుకురావాలని పీవో సూచించారు. నవంబర్ 15న అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లతో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డీడీ గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి చందన, ఇన్‌చార్జి ఏవో రామకృష్ణారెడ్డి, స్టోర్ ఇన్‌చార్జి రమణ తదితరులు పాల్గొన్నారు.

సర్లమైసమ్మ దేవాలయంలో స్థానిక కుమ్మర్లకు హక్కులు కల్పించాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు వినతి

సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి):
నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి సంఘం నాయకులు తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యంని ను కలిసి వినతిపత్రం అందజేశారు. నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ రెవెన్యూ ప్రాంతం, తుంబాయితండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ సర్లమైసమ్మ దేవాలయంలో స్థానిక నారాయణపురం కుమ్మరులకు న్యాయబద్ధమైన హక్కులు కల్పించాలని వారు కోరారు. గత 50 సంవత్సరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతున్నామని ఎమ్మెల్సీకి వివరించారు. దేవాలయంపై స్థానిక కుమ్మరులకు ఉన్న సాంప్రదాయ హక్కులను గుర్తించి, వారికి ప్రాధాన్యత కల్పించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దేవాలయానికి వెళ్లిన కుమ్మరి సంఘం సభ్యులపై దాడికి పాల్పడిన అల్లాపురం గ్రామస్తులపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి దృష్టికి తీసుకెళ్లి, స్థానిక కుమ్మర్ల హక్కుల సాధనకు సహకరించాలని సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఇ యల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు నమోదు

సంస్థాన్ నారాయణపూర్: అక్టోబర్ 31. (జనం సాక్షి):
సంస్థాన్ నారాయణపురం మండలకేంద్రంలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలో ఎమ్మార్వో ఆఫీసు ఎదురుగా రెండు రోజులపాటు ఓటు నమోదు కార్యక్రమాన్ని ఇ ఎల్ వి భాస్కర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. శనివారం 100 మందికి పైగా ఓటు నమోదును చేసినట్లు తెలిపారు. అర్హులైన వారందరూ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నదే ఇఎల్వి భాస్కర్ అభిమతమని వారు అన్నారు. నారాయణపురం మండలంలోని అర్హులైన పట్టభద్రులందరూ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పట్నం బాలకృష్ణ, రాసమల్ల ముత్యాలు, సికిలమెట్ల హేమేందర్, గూడె శేఖర్, సురేష్, నాతి లక్ష్మణ్, వలిగొండ యాదయ్య, గవ్వల నాగరాజు, నరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

సాగు భూమిని కాపాడుకుందాం.. భవిష్యత్ తరాలకు భూసారాన్ని అందిద్దాం

తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఏడిఏ రమేష్ బాబు

నూతనకల్ అక్టోబర్ 31(జనంసాక్షి)
నూతనకల్ క్లస్టర్‌లో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతనకల్ మండలంలోని నూతనకల్ క్లస్టర్ పరిధిలో శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూసార పరిరక్షణ, నీటి సంరక్షణ, శస్యరక్షణ, పంటల మార్పిడి మరియు ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూమిని కాపాడుకుందాం నీటిని పొదుపు చేద్దాం పంటల విధానాన్ని మార్చుకుందాంఈ సందర్భంగా కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త కిరణ్ రైతులకు వ్యవసాయంలో పాటించాల్సిన ఆధునిక మరియు శాస్త్రీయ పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. సాగు భూమిలో భూసారాన్ని పెంపొందించుకోవడం, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవడం తక్కువ నీటితో అధిక ప్రయోజనాలు పొందే చిరుధాన్య పంటలను సాగు చేయడం.వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ వంటి పంటలను ప్రోత్సహించడం.పంటల మార్పిడి ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడం.సమతుల్య ఎరువుల వినియోగం, శస్యరక్షణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పాటించడంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి ఏ డి ఏ రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం, వర్షపాత లోటు మరియు వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల సరళిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.
రైతులు అధిక నీటి అవసరం కలిగిన పంటలపై మాత్రమే ఆధారపడకుండా, తక్కువ నీటితో సాగు చేయగల చిరుధాన్యాలు, పప్పుధాన్య పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించి పంటలు సాగు చేయాలని రైతు సోదరులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని లాభసాటిగా కొనసాగించాలంటే భూమి, నీరు మరియు ప్రకృతి వనరులను సంరక్షించుకోవడం ప్రతి రైతు బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఏ డి ఏ రమేష్ బాబు, కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త కిరణ్ వ్యవసాయ అధికారి ధరావత్ సైదా నాయక్ ఏఈఓ లు జానయ్య సంధ్య రైతులు భూపాల్ రెడ్డి నాగిరెడ్డి మల్లారెడ్డి అంజయ్య సీతారాం రెడ్డి ఇతర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు ప్రత్యేక సందేశం
"భూమి మన సంపద ? నీరు మన జీవనాధారం ? పంటల వైవిధ్యం మన భవిష్యత్తుకు భరోసా!"
రైతు సోదరులందరూ నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, భూసారాన్ని సంరక్షిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది.

సూర్యాపేటలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..

కిరాణా వ్యాపారులకు చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం సూచన..

చండూరు అక్టోబర్ 31 (జనంసాక్షి)
చండూరు మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం కోరారు. ప్లాస్టిక్ వినియోగం నివారణపై కిరాణా షాపుల అసోసియేషన్ సభ్యులతో చైర్మన్ అధ్యక్షతన, కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్ల వినియోగం పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికరమని, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం నిషేధమని, వాటికి బదులుగా పేపర్, క్లాత్, జూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. దుకాణాల్లో గడువు ముగిసిన వస్తువులను విక్రయించరాదని, ప్రతి షాపు ముందు డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా చూడాలని, ప్రతి వ్యాపారి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కిరాణా వ్యాపారులు ప్లాస్టిక్ రహిత పట్టణ నిర్మాణానికి, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, వ్యాపారులు భాగస్వాములు కావాలని మున్సిపల్ అధికారులు పిలుపునిచ్చారు.

ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

అర్హులందరూ ఓటు హక్కు పొందాలి..

మాజీ మండల రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ

మర్రిగూడ, అక్టోబర్ 31 (జనం సాక్షి)
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ మండల రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, వార్డు సభ్యుడు కొండాపురం నరేష్, పార్టీ సీనియర్ నాయకుడు బూరుగు నాగరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి వట్టికోటి శేఖర్, రామావత్ శ్రీను నాయక్, సిలువేరు చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న చండూరు మండల ప్రజా పరిషత్ సమీక్షా సమావేశం

చండూరు, అక్టోబర్ 31 (జనంసాక్షి)
చండూరు మండల పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, పరిపాలనా సామర్థ్యం పెంపునకు సంబంధించి నవంబర్ 3వ తేదీన స్థానిక మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) సమీక్షా, సామర్థ్య వృద్ధి సమావేశం జరగనుంది. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11:00 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సమీక్షా సమావేశం మండల పరిషత్ ప్రత్యేక అధికారి కె. నాగ మల్లేశ్వరరావు అధ్యక్షతన కొనసాగనుంది. మండల పరిధిలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ అధికారులు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, ప్రత్యేక ఆహ్వానితులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు నిర్దేశిత సమయానికి సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, పెండింగ్ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు, ప్రగతి నివేదికలతో సమావేశానికి రావాలని స్పష్టం చేశారు. బాధ్యులైన అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల హక్కుల సాధనే ఏఐటీయూసీ లక్ష్యం

ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి దుబ్బాక సంజీవ

సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 31. (జనంసాక్షి):
సంస్థాన్ నారాయణపురం మండలలోని జనగాం, చిల్లాపురం, మహమ్మదాబాద్, సర్వేల్, గ్రామాలలో ఏఐటీయూసీ107 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక పోరాటాలు కార్మికుల హక్కుల సాధన కోసం, ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతతోనే హక్కును సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఏఐటియుసి మండల అధ్యక్షుడు పూలమోని శంకర్, పూలమని గిరి, శేఖర్, జనగాం శంకర్, ఏఐటియుసి, భవన నిర్మాణ కార్మిక సంఘం, ట్రాక్టర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి నేలకొరిగిన పంటలు

కన్నీరుమున్నీరవుతున్న మాడుగులపల్లి రైతాంగం

మాడుగులపల్లి, అక్టోబర్ 31 (జనం సాక్షి):
మండల పరిధిలో శుక్రవారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో కూడిన ఈ అకాల వర్షానికి వ్యవసాయ రంగానికి తీవ్ర విఘాతం వాటిల్లింది. ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలన్నీ వర్షార్భటికి అడ్డంగా కూలిపోయి, నేలకొరగడంతో రైతన్నలు కన్నీరుమున్నీరవుతున్నారు చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటమునిగి నాశనమవ్వడంతో రైతుల పరిస్థితి అత్యంత వర్ణనాతీతంగా మారింది. ఎన్నో ఆశలతో చేసిన పెట్టుబడులు, కష్టపడిన శ్రమ అంతా ఒక్క వర్షంతో నీటిపాలైందని, ఇక తమను ఏ శక్తి ఆదుకుంటుందోనని రైతాంగం తీవ్ర మనోవేదన చెందుతోంది. పంట దిగుబడితో అప్పులు తీరుద్దామనుకున్న సమయానికి ఇలా జరగడం వారిని తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలి ఐదు ఎకరాలు సాగు చేస్తే సుమారు రెండు ఎకరాల పొలం శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నేలమట్టం అయింది అని రైతు పండుగ శ్రీనివాస్ కుక్కడం గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ తమను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, నష్టపోయిన ప్రతి ఎకరాన్ని నమోదు చేసి, తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బొప్పాయి సాగుతో అధిక లాభాలు

ఎల్నినో ఎఫెక్ట్‌ను తట్టుకొని పంట సాగు డ్రిప్‌తో రూ.2.10 లక్షల నికర ఆదాయం

2 ఎకరాల్లో 50 టన్నుల దిగుబడి పంట మార్పిడితో ఆదర్శంగా చింత్రియాల రైతు

చింతలపాలెం(జనంసాక్షి)
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన షేక్ గాలే సాహెబ్ ఓ వైపు ఎండలు మరోవైపు వర్షాభావ పరిస్థితులు,ఇంకోవైపు సాగునీటి కొరత అయినా ఆ రైతు వెనక్కి తగ్గలేదు. సంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాడు. తక్కువ నీటితో సాగు చేసే బొప్పాయిని ఎంచుకొని మంచి లాభాలు సాధించా డు.బిందు సేద్యాన్ని అందిపుచ్చుకొని రెండెకరాల్లో రూ. 2.10 లక్షల నికర ఆదాయం పొందుతూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు .తనకున్న రెండెకరాల భూమిలో బొప్పాయి సాగు చేపట్టాడు.వాతావ రణ మార్పులు,ఎల్నినో,నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బిందు సేద్యం పద్ధతిని ఎంచుకున్నాడు. మొక్కల మొదళ్ల వద్దకే నేరుగా నీరు అందేలా డ్రిప్ విధానాన్ని ఏర్పాటు చేసుకున్నా డు.దీంతో నీటి వృథా తగ్గడంతో పాటు పంటకు అవసరమైన తేమను అందిం చగలిగాడు.సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటను సాగు చేశాడు.రెండెకరాల్లో బొప్పాయి సాగు,50 టన్నుల దిగుబ డి రూ. 2.10 లక్షల లాభం. రెండెక రాల్లో ఎకరాకు 25 టన్నుల చొప్పున మొత్తం 50 టన్నుల బొప్పాయి దిగుబడి సాధించాడు. పంట సాగుకు రూ. 90 వేలు ఖర్చు చేయగా.. విక్రయాల ద్వారా రూ. 3 లక్షల స్థూల ఆదాయం పొందాడు. పెట్టుబడి, ఇతర సాగు ఖర్చులు పోను రూ. 2.10 లక్షల నికర లాభం వచ్చినట్లు వివరించాడు. సంప్రదాయ సాగుతో పోలిస్తే డ్రిప్ విధానం తనకు అదనపు ఆదాయం తెచ్చి పెట్టిందని రైతు చెబుతున్నాడు.డ్రిప్‌తో నీటి పొదుపు,నీటి కొరత ఉన్న సమయంలో బిందు సేద్యం ఎంతో ఉపయోగపడిందని గాలే సాహెబ్ తెలిపాడు. మొక్కలకు అవసరమైన నీటిని వేర్ల వద్దకే అందించడం వల్ల నీటి వినియోగం తగ్గిందని చెప్పాడు. ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలతో రైతులకు పెట్టుబడి భారం తగ్గుతోందని, ఆధునిక పద్ధతులను ఇతర రైతులు కూడా అందిపుచ్చుకో వాలని సూచించాడు.పంట మార్పిడితోనే మేలు,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు ఎంచుకోవాలని, నీటి లభ్యతను బట్టి ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూర్యాపేట జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు, తుంపర సేద్య పద్ధతులతో నీటిని పొదుపు చేసుకుంటూ పంటల వైవిధ్యీకరణ చేపడితే రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలలో ఈసీసీఈ ప్రీ-ప్రైమరీ సిబ్బంది విధుల్లో చేరిక

నియామక పత్రాలు అందజేసిన సర్పంచ్ పున్నమ్మ సైదులు యాదవ్

తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 31, (జనంసాక్షి):
సమగ్ర శిక్ష నల్లగొండ ఆధ్వర్యంలో ఈసీసీఈ (ఈసీసీఈ) ప్రీ-ప్రైమరీ విభాగానికి ప్రభుత్వం నియమించిన ఇన్‌స్ట్రక్టర్‌గా గుండెబోయిన తేజ, ఆయాగా వన్నెకంటి అనిత శనివారం తిరుమలగిరిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ ఎస్)లో విధుల్లో చేరారు. స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఉపసర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ శ్రీను, ప్రధానోపాధ్యాయురాలు గజ్జి మాధవి లు వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మొక్క పరుశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం..

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ (జనంసాక్షి): భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలో ఘనంగా నివాళు లర్పించారు. తొలుత రాజీవ్ భవన్‌లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లోనూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయన్నారు. మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలకు

చేరుకోవడానికి ఇందిరా గాంధీ నాయకత్వం స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42 వర్ధంతి

నేరేడుచర్ల, అక్టోబర్ 31 (జనంసాక్షి): మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42 వర్ధంతి సందర్భంగా సందర్భంగా నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు,మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకట సైదులు మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి,యారవ లక్ష్మి శ్రీనివాస్, ఇంజమూరి శ్రీకాంత్,నన్నెపంగా శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు అలక శ్రావణ్ రెడ్డి, ఖాదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, చింతల చెరువు ప్రియాంక సైదులు,కత్తి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి, ముత్య సహకార సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య, కొంజేటి కరుణాకర్ రావు,మాజీ కౌన్సిలర్ ఆర్ నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, ఎస్టి సెల్ అధ్యక్షులు ఆర్ పాండు నాయక్, చింతమల్ల సైదులు, శ్రీనివాస్,కాలం సైదులు, తాళ్ల రవీందర్ రెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి,మచ్చ రవి, సిద్ధపంగా రామకృష్ణ, సాయి రవి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

చిట్యాల, అక్టోబర్ 31 (జనంసాక్షి) చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద్ మోహన్ రెడ్డి, సర్పంచ్ సాగర్ల భాను శ్రీ, కాంగ్రెస్

ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పార్టీ చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు బుద్ధుడు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జన్నపాల శ్రీను, పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ, ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలగోని నరసింహ, గుత్త రవీందర్ రెడ్డి, అనంతుల శంకరయ్య, బోయ స్వామి, రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సూర్యాపేట (జనంసాక్షి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపుతూ ప్రతిభ చాటాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ లీగ్ జోనల్ గేమ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో 8 టీములు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత, హరిత, సంజీవ్ కుమార్, నరేష్, దివ్య, సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కనగల్ మోడల్ స్కూల్‌లో నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

కనగల్లుఅక్టోబర్ 31(జనం సాక్షి), మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమేపరిష్కరించాలని కోరుతూ రెండవ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం కొనసాగింది. శనివారం కనగల్ మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేపట్టి ప్లాకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడు, ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (పిఎమ్ టిఏ టిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్ మాట్లాడుతూ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు గత 13 సం వత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు సిపిఎస్ మరణానంతర గ్రాట్యుటీ లేదా మరణించిన ఉద్యోగి కుటుంబానికి చెల్లించే గ్రాట్యుటీ. కారుణ్య నియామకాలు, ఇతర టెర్మినల్ బెనిఫిట్స్ కల్పించాలని, అర్హులైన టీజీటీ లకు జూన్ 2013 నుంచి నోషనల్ సర్వీస్ వర్తింపజేయాలని, పెండింగ్ డిఏ బకాయిలు, సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయాలని, ఉద్యోగులందరికీ ఇహెచ్ ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 317 మార్గదర్శకాల అమలు, అర్హులకు ప్రమోషన్లు, అవసరమైన జెఎల్ మరియు హిందీ పండిట్, పిజీటి పోస్టుల మంజూరు, ఖాళీ పోస్టుల భర్తీ, టీజీటీ /పఇ జీటీ సైన్స్ ఉపాధ్యాయుల అదనపు పనిభారాన్ని తగ్గించడం, రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టుల మంజూరు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలని, హెబిటీ ఉపాధ్యాయులకు కనీసం నెలకు రూ. 35,000 వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షం లో ఎమ్ ఏస్ జెఏసి ప్రకటించిన దశల వారీ నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తరాల జగదీష్ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్కెనేపెల్లి శ్రీనివాస్ , రాజేందర్, రామకృష్ణ, శ్రీనివాస్, రాధిక, వజిహా తబస్సుం, శ్రీనివాస్ గౌడ్, అనితా రాణి, సౌజన్య, అనిత, లూర్దురెడ్డి, విజయ్, యాదయ్య, వరలక్ష్మి, అర్షు బేగం, రాజు , యాదమ్మ , తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులపై కుట్రపన్నుతూ నల్గొండకు తీవ్ర నష్టం

- జానారెడ్డి, ఉత్తమ్, కోమటిరెడ్డి నియోజకవర్గాలలో లిఫ్ట్ స్కీములు పూర్తి
- బీజేపీ ఎంపీ డి.కే. అరుణ డిండి ఎత్తిపోతలను అడ్డుకోవడం దుర్మార్గం
- దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజలు చేసిన తప్పేంటి
- 13 సంవత్సరాలు గడిసిన పూర్తి కానీ డిండి ఎత్తిపోతలు
- రాచకొండ రిజర్వాయర్ కు పరిపాలన అనుమతులు ఇవ్వాలి
- సంస్థాన్ నారాయణపురం సిపిఐ మహాధర్నాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 31 (జనంసాక్షి):
ప్రాజెక్టులపై కుట్రపన్నుతూ నల్లగొండ జిల్లాకు తీవ్ర నష్టం చేకూర్చేలా ఇతర జిల్లా నాయకులు వ్యవహరిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు.శివన్నగూడం రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీరు అందించాలని నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... నల్లగొండ జిల్లాలోని జానారెడ్డి, మంత్రులు ఉత్తమ్,కోమటిరెడ్డి నియోజకవర్గాలలో లిఫ్ట్ స్కీములు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని ఇతర నియోజకవర్గాలపై వారు దృష్టి సారించడం లేదని అన్నారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు నీళ్లు అందించే డిండి లిఫ్టు స్కీముకు ఎదుల్ల నుండి నీటిని విడుదల చేయొద్దంటూ మహబూబ్ నగర్ కు చెందిన బిజెపి ఎంపీ డీకే అరుణ భాహాటంగా అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. కృష్ణా బేసిన్ లో నల్లగొండకు రావాల్సిన వాటానే తాము తీసుకుంటున్నామని ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదని. న్యాయంగా డిండి లిఫ్ట్ కు అందాల్సిన 30 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సిందేనని నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులుగా సిపిఐ పార్టీగా తాము నిలదీస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. మహబూబ్ నగర్ ప్రజలను బిజెపి నాయకురాలు డీకే అరుణ రెచ్చగొడుతూ జిల్లాల మధ్య వైషమ్యాలు పెంచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుల్ల నుండి నీటిని విడుదల చేసేందుకు అంగీకారం తెలిపారని అది సంతోషకరమైన విషయమని అన్నారు. రాచకొండ లిఫ్ట్ స్కీం కు పరిపాలన అనుమతులు ఇవ్వాలి.అదేవిధంగా సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు నీరు అందించే రాచకొండ లిఫ్ట్ స్కీముకు కూడా పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎత్తులో ఉన్న రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ఏర్పాటుతో సుమారు 65వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నదని యుద్ధ ప్రతిపాదికన వెంటనే పరిపాలన అనుమతులు, బడ్జెట్ మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. త్వరలోనే సిపిఐ పార్టీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు ఓ డెలిగేషన్ వెళ్లి రాచకొండ లిఫ్ట్ స్కీము పై వివరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. రాచకొండ లిఫ్టు స్కీము నేడు సాధ్యం కాకపోతే భవిష్యత్తులో సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు ఇక కలగానే మిగిలే అవకాశం ఉందని అన్నారు. జిల్లా మంత్రులు కేవలం వారి నియోజకవర్గాలకే పరిమితం కాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగునీరు అందించే బాధ్యత తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు. రాచకొండ లిఫ్ట్ స్కీమ్ సాధించేవరకు సిపిఐ పార్టీ పక్షాన తాము పోరాటం కొనసాగిస్తామని అందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బిజెపి నాయకులు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా సాదించాలి . రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి,బండి సంజయ్ తో కలిపి 8 మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి కేంద్రం నుండి సాధించింది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికే నల్లగొండ జిల్లా ప్రజలకు వ్యతిరేకంగా బిజెపి ఎంపీ అరుణ వ్యాఖ్యలు చేయడం కూడా దుర్మార్గమని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించినదని, అదేవిధంగా రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు కూడా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించాలని ఆయన సూచించారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య పల్లె శేఖర్ రెడ్డి, కురిమిద్దె శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ ఏఐవైఎఫ్ రాష్ట్ర బాధ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు, కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ హాకీ జట్టు ప్రాబబుల్స్‌కు నల్గొండ యువకుడు రావుల గణేష్ ఎంపిక తెలంగాణ నుండి ఏకైక క్రీడాకారుడిగా రికార్డు

గుర్రంపోడు: అక్టోబర్ 31 (జనంసాక్షి)
నల్గొండ పట్టణానికి చెందిన యువ హాకీ క్రీడాకారుడు రావుల గణేష్ జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి సరికొత్త రికార్డు సృష్టించాడు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఇటీవల జరిగిన జాతీయ హాకీ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన గణేష్, భారత హాకీ జట్టు ప్రాబబుల్స్ (ముందస్తు క్రీడాకారుల) 45 మంది జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఈ ప్రతిష్టాత్మక జాబితాకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక హాకీ క్రీడాకారుడు గణేష్ కావడం విశేషం.నల్గొండ టౌన్ పెద్ద బండ కాలనీకి చెందిన రావుల యాదగిరి, ఉప్పలమ్మ దంపతుల కుమారుడైన రావుల గణేష్, చిన్నప్పటి నుంచే హాకీపై ఉన్న ఇష్టంతో కఠిన సాధన చేస్తూ ఈ స్థాయికి ఎదిగాడు. జాతీయ పోటీల్లో సత్తా చాటి అంతర్జాతీయ స్థాయి ఎంపిక రేసులో నిలిచిన గణేష్‌ను తెలంగాణ హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండ విజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గణేష్‌కు శాలువా కప్పి, ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్తులో గణేష్ భారత జట్టుకు అంతర్జాతీయ కెప్టెన్‌గా ఎదిగి, దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో నల్గొండ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ఇమాన్ కరీం తదితరులు పాల్గొని గణేష్‌ను అభినందించారు. చిన్న పట్టణం నుండి వచ్చి జాతీయ జట్టు రేసులో నిలిచిన రావుల గణేష్ సాధించిన విజయం పట్ల జిల్లా క్రీడాకారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

31 ఏళ్ల ఉపాధ్యాయ ప్రస్థానానికి ఘన వీడ్కోలు

సిరాజుల్ హాసన్ సేవలకు జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడ ఉపాధ్యాయుల సత్కారం

మర్రిగూడ, అక్టోబర్ 31(జనంసాక్షి)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడలో స్కూల్ అసిస్టెంట్, హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన సిరాజుల్ హాసన్ 31 ఏళ్ల సుదీర్ఘ ఉపాధ్యాయ ప్రస్థానానికి పదవీ విరమణతో ముగింపు పలికారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన తన ఉపాధ్యాయ జీవితంలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబోధన చేసి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన సేవలు అభినందనీయమని సహచర ఉపాధ్యాయులు కొనియాడారు.
ఈ సందర్భంగా నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ మర్రిగూడ పాఠశాల తరపున సిరాజుల్ హాసన్‌ను శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయనకు భవిష్యత్తులో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రూప్‌సింగ్, రేణుక, హైమావతి, బాలరాజు, నాగేంద్రమ్మ, వేద, రమణ, కృష్ణయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్

చిట్యాల , అక్టోబర్ 31 (జనంసాక్షి):
వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ప్రతి గింజను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడిసిపోయిందని ఆరోపించారు.చిట్యాల పట్టణంలోని ఉరుమడ్ల రోడ్డులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిరుమర్తి లింగయ్య సందర్శించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు 15 నుంచి 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధాన్యం కుప్పలపై కప్పడానికి పట్టాలు లేక, వాటి అద్దె భారం భరించలేక రైతులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ధాన్యం కొనుగోళ్లపై ముందస్తు ప్రణాళికతో వ్యవహరించేవారని గుర్తుచేశారు.

ప్రస్తుత ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో ముందుచూపు లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. గతంతో పోలిస్తే ఈసారి పంట దిగుబడి తగ్గినా, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. రైతుల కష్టాలను గుర్తించి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రానికి అధికారులు వచ్చి తమ పరిస్థితిని పరిశీలించలేదని, వర్షానికి ధాన్యం తడిసిపోయిందని, కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని వాపోయారు.
ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, రెండో వార్డు కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమాన్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బలి శివశంకర్ రెడ్డి, జిట్ట బొందయ్య, ఆగు అశోక్ యాదవ్, రుద్రవరం యాదయ్య, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, కున్నూరు శంకర్, రుద్రారపు కృష్ణయ్య, నర్సిరెడ్డి, ఆవుల ఆనంద్, బులుగూరి సైదులు, జిట్టా శేఖర్, చెరుకు బాలు, మేకల ఉమేష్, మద్ది మధు, సిలువేరు రిశ్వంత్, చింతపల్లి ప్రవీణ్, అఖిల్‌తో పాటు పలువురు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన

ఎమ్మెల్యే వేముల వీరేశం , విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి

చిట్యాల, అక్టోబర్ 31 (జనం సాక్షి): చిట్యాల టౌన్ భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చిట్యాల పట్టణంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ , వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాసు , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దులపూరి కృష్ణ , మండల పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య , కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నివాళులు

బూర్గంపహాడ్ అక్టోబర్ 31 (జనంసాక్షి) దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆమె 42వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, పేదల సంక్షేమం, దేశ అభివృద్ధి, మహిళా సాధికారత కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు, సేవా స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ గ్రామ సర్పంచ్ మంద నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వారాల వేణు, బెల్లంకొండ వాసుదేవరావు, భజన ప్రసాదు, దాసరి సాంబ, చిప్పా రాజు, మహిళా కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి కాంగ్రెస్ ఘన నివాళి

మధిర, అక్టోబర్ 31 (జనంసాక్షి): భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ధైర్యం, దృఢ సంకల్పం, నాయకత్వ పటిమతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశానికి సేవలందించిన ఆమె భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఇందిరా గాంధీ గారి పాత్ర ఎంతో కీలకమైనదని, ఆమె ఆశయాలు కాంగ్రెస్ శ్రేణులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, రంగా శీను, కోట డేవిడ్, ఈది అనిల్, లక్ష్మారెడ్డి, బిట్రా ఉద్దండయ్య, ముప్పా వెంకయ్య బాబు, చల్లా శ్రీనివాసరెడ్డి, చెలివేరు బుచ్చిరామయ్య, జాకీర్ హుస్సేన్, గుండా వీరారెడ్డి, లింగంపల్లి అప్పారావు, గద్దల నాని, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

గుర్రంపోడు: అక్టోబర్ 31 (జనంసాక్షి) కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుర్రంపోడులో అమాలి కార్మిక సంఘం జెండాను మండల గౌరవ అధ్యక్షుడు రేపాక లక్ష్మీపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఎస్.కె. అమీర్, ఉపాధ్యక్షులు జాల నరసింహ, దోటి నరసింహ, ఎస్.కె. కాసిం, జానీ పాషా, పోలేపల్లి లాలయ్య, పోలపల్లి నరసింహ,రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి ఘన నివాళులు

టేకులపల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి): మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళుల ర్పించారు. ఆమె చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ రావు లు మాట్లాడుతూ దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం దేశాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, దేశ సేవలో ఇందిరాగాంధీ పాత్రను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్ యాదవ్, బానోతు భద్రు, ఇస్లావత్ రెడ్యానాయక్, మోకాళ్ళ పోశాలు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, బానోతు రవి, భూక్య సర్దార్, సర్పంచులు భూక్య చందర్ సింగ్, సుభాష్ చంద్రబోస్, కోరం హనుమంతు, కాంగ్రెస్ నాయకులు మూడు సంజయ్, నర్సింగ్ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లిలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

దేశ ప్రగతికి ఆమె సేవలు చిరస్మరణీయం

కామేపల్లి, అక్టోబరు 31 (జనంసాక్షి): భారతదేశ తొలి మహిళా ప్రధాని, దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కామేపల్లిలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంబాబు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఇందిరాగాంధీ అనుసరించిన తెగువ, చూపిన నాయకత్వం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో తన తండ్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూతో కలిసి ఇందిరాగాంధీ ఎంతో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. దేశ ప్రధాని పగ్గాలు చేపట్టిన ఆమె.. బడుగు, బలహీన వర్గాలు, పేదల అభ్యున్నతి కోసం ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసే దిశగా బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, రూపాయి మూల్యాంకనం వంటి అనేక సాహసోపేతమైన, సంచలన నిర్ణయాలు తీసుకున్న ఘనత ఇందిరకే దక్కుతుందన్నారు. దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశాన్ని ముందుకు నడిపాయని, ఆమె అందించిన సంస్కరణలు అందరికీ ఎల్లప్పుడూ ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె. ఫతే అహ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ గబ్రు నాయక్, కామేపల్లి మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, కామేపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా సీతారాములు, కామేపల్లి మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, అజ్మీర చిన్ని, మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, కాలంగి చలం, గుడివాడ శ్రీనివాస్, తంగిపల్లి తిరుపతయ్య, రంగయ్య, భూక్య సుమన్ నాయక్, కామేపల్లి వార్డు సభ్యులు శ్రీనుతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగాసర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

హాలియా జనం సాక్షిఅక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం హాలియా పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హాలియా కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్టోబర్ 31ను దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవంగా కూడా పాటిస్తున్నారు; ఇది సర్దార్ పటేల్ జయంతిని స్మరించే రోజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నాయకులు, దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్యానంతరం వివిధ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ వహించిన పాత్ర చాలా కీలకమని, ఆయన దేశ నిర్మాణంలో చూపిన నాయకత్వాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, అంతర్జాతీయ స్థాయిలో భారత గౌరవాన్ని పెంపొందించడానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నాయకులు తెలిపారు. ఇందిరాగాంధీ 1984 అక్టోబర్ 31న హత్యకు గురయ్యారు; ప్రతి ఏట ఆ రోజున ఆమె వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ మహనీయుల త్యాగాలను, సేవలను స్మరిస్తూ వారి ఆదర్శాలను అనుసరించి ప్రజాసేవలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రజల మధ్య సహకార భావాన్ని పెంపొందించాలని కూడా అన్నారు.ఈ కార్యక్రమంలో హాలియా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):
ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి సబ్ మార్కెట్ లో అమాలి జెండాను అమాలి సంఘం అధ్యక్షులు రామావత్ బాలు ఎగురవేశారు. అనంతరం ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఏఐటీయుసి కార్మిక సంఘం ప్రత్యేక స్థానం ఉందని బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది దేశ పారిశ్రామిక అభివృద్ధిలో కార్మికుల శ్రమ గుర్తింపు లభించాలంటే వారి సమస్యలపై సంఘటిత పోరాటం అవసరం అప్పటికే వివిధ పరిశ్రమలో పని చేయు కార్మిక వర్గం తక్కువ వేతనాలు పనిగంటలు ప్రమాదకరమైన పారిశ్రామిక హానికరమైన సౌకర్యాలు అభద్రతకు గురి అయ్యేవారు దేశంలో కార్మిక పోరాటాలను జాతీయస్థాయి లో సమన్వయం చేయాల్సిన అవసరంతో 1920 అక్టోబర్ 31 బొంబాయి నగరంలో ఏర్పాటు అయ్యిందని ఏఐటీయుసి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు లాల లజపతిరాయ్ ఏఐటియూసి మొదటి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. జోసెఫ్ బాప్టి దివాన్, చమన్లాల్ వంటి నాయకులు సమస్త నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 1927లో సంస్థకు అధ్యక్షులు దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ వి.వి వెంకట గిరి లాంటి స్వాతంత్ర సమరయోధులు అధ్యక్షులు కొనసాగారని కార్మిక సమస్యలపై జాతీయ రాజకీయ చర్చలోకి తీసుకురావడం కార్మికుల సంఘటన శక్తి అవసరాన్ని చాటడం ఈ సంస్థ ప్రారంభ దశలో ప్రధాన లక్షణాలు నిలిచాయి ఉద్యమకా రూలను కార్మిక హక్కులు జాతీయ స్వాతంత్రం సామాజిక సమానత్వం వంటి అంశాలు పరస్పరం ముడిపడి ఉన్నాయి అనంతరం కార్మిక చట్టాలు సామా క భద్రత ప్రభుత్వ రంగ సంస్థల పరిశ్రమ పరిరక్షణ వంటి అంశాలపై తన కర్తవ్యం కొనసాగించి కార్మిక భారత కార్మిక చరిత్రలో ఈ సంస్థ ప్రధానంగా సంతరించుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, కార్మికులకు అన్యాయం గురిచేస్తుందని పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చి కోడులుగా చోద్యం చూస్తుందని అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా వారికి ఉద్యోగ భద్రత పని భద్రత సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆయన విమర్శించారు రాబోవు కాలం పోరాటాల కాలమని కార్మికుల పోరాటకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట రాములు, డివిజన్ నాయకులు అలిమోని మల్లయ్య, రామావత్ బోడ, చిన్న బాలు, నాను, సందర్, రామావత్ సోమ్లా, పత్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ నిర్ణయాలు దేశ ఆర్థిక సామాజిక ప్రగతికి పునాది

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట (జనంసాక్షి):
మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నో సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేశారని, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.భూ సంస్కరణల్లో భాగంగా భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేశారని గుర్తుచేశారు.గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరాగాంధీ ప్రతి పేద కుటుంబ సంక్షేమమే సంకల్పంగా పనిచేశారని అన్నారు.దేశంలో హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని తెలిపారు.తన ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వంతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఇందిరాగాంధీని దేశ ప్రజలు ఉక్కుమహిళగా కీర్తించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

సూర్యాపేట (జనంసాక్షి):
మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఇందిరాగాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నాయకులు ఫరూఖ్, పోలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బంటు చొక్కయ్య, యాట వెంకన్న, నేరేళ్ల మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుతో గొర్రెల కాపరి నాగరాజు మృతి

పెన్ పహాడ్, అక్టోబర్ 31 (జనం సాక్షి) ;
పిడుగు పాటుతో గొర్రెల కాపరి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని మాచారం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దుబాని నాగరాజు వయస్సు: 32సం.లు ఇతను శుక్రవారం రాత్రి గొర్రెలను పడుకో బెట్టడానికి రాయి చెర్వు వద్దకు వెళ్లగా రాత్రి 09.00 గంటల సమయంన ఒక్క సారిగా వర్షం ఉరుములు, మెరుపులు రావటంతో గొర్లు చెల్ల చెదురు అవ్వగా వాటిని వెతికే క్రమంలో ఆయనపై పిడుగు పడి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తో పాటు బొల్లక వెంకన్న, దుబాని సైదులు గోర్లను వెతికే సమయంలో మృతిచెందిన నాగరాజును చూసి అతని భార్య అయిన దుబాని సంధ్యకు తెలియపర్చగా ఆమె పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ కేసు నమోదుపరిచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు...